# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 29-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 346 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీకి కోర్టులో ఊరట

ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీకి ఊరట లభించింది. బీజేపీ దాఖలు చేసిన పరువు నష్టం పిటిషన్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కొట్టివేసింది. గత లోక్ సభ ఎన్నికలకు ముందు బీజేపీపై అతిశీ తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీలో చేరకుంటే ఈడీ ఆప్ నేతలను అరెస్ట్ చేస్తుందని కాషాయ పార్టీకి చెందిన కొందరు నాయకులు బెదిరించారని ఆమె ఆరోపించారు..

### పుంజుకున్న స్టాక్ మార్కెట్ సూచీలు

భారత స్టాక్ మార్కెట్ నిన్నటి నష్టాల నుంచి కోలుకుంది. బ్యాంకింగ్, ఆటోమొబైల్ రంగాల్లో కొనుగోళ్ల అండతో నేడు మార్కెట్ సూచీలు పుంజుకున్నాయి. నేడు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 592 పాయింట్లు లాభపడి 75,958 వద్ద ముగిసింది. నిఫ్టీ 142 పాయింట్లు వృద్ధి చెంది 22,972 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ లో 30 మేజర్ షేర్లలో 21 షేర్లు



## ఫిబ్రవరిలో మోదీ అమెరికా పర్యటన..

- ప్రధాని నరేంద్రమోదీ త్వరలోనే అమెరికాలో పర్యటన
- ఫిబ్రవరిలో ఆయన వైట్హౌస్కు వచ్చే అవకాశాలు
- వల'సలసల" అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన వారిపై అమెరికా ఉక్కుపాదం
- రెండు దేశాల సంబంధాలను పైపైకి తీసుకువెళ్లడంపై చర్చ
- అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

2

## ఫిబ్రవరి 17న కేసీఆర్ కప్ టోర్నమెంట్...



2

కేసీఆర్ కప్ -2025 పోస్టర్‌లు విడుదల చేసిన కేటీఆర్

### విజేతగా నిలిచిన జట్టుకు రూ.30 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీ

హైదరాబాద్,జనవరి28,(నిజం చెపుతాం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కేసీఆర్ కప్ - 2025 క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించనున్నారు. ఈ మేరకు కేసీఆర్ కప్ టోర్నమెంట్‌కు సంబంధించిన బ్రోచర్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఆవిష్కరించారు.



## మోసం చేయడాన్ని కూడా చారిత్రాత్మకం అంటారేమో...

కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు రాంరాం చెబుతారని కేసీఆర్ చెప్పారన్న కేటీఆర్

- కేసీఆర్ ప్రభుత్వం రూ.73 వేల కోట్ల రైతుబంధు ఇచ్చిందన్న కేటీఆర్

కేసీఆర్ ఆ విషయం ఎప్పుడో చెప్పారు...

### నల్గొండ రైతు మహాధర్నాలో కేటీఆర్..

నల్గొండ,జనవరి28,(నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధు పథకానికి రాంరాం చెబుతారని కేసీఆర్ ముందే చెప్పారని, ఆయన చెప్పిన విధంగానే అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా రైతుబంధు నిధులు రాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నల్గొండ క్లాక్ టవర్ క్రాస్ రోడ్స్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాడు నిజాం సర్కార్‌ను నిలదీసిన గడ్డ నల్గొండ అని అన్నారు.నల్గొండ జిల్లాకు కేసీఆర్ ఏం చేశారని అసెంబ్లీలో ఒక మంత్రి ప్రశ్నించారని, వరి ఉత్పత్తిలో ఈ జిల్లాను కేసీఆర్ నెంబర్ వన్‌గా చేశారని కేటీఆర్ తెలిపారు. రైతుబంధు కింద కేసీఆర్ ప్రభుత్వం రైతులకు రూ.73 వేల కోట్లు ఇచ్చిందన్నారు. నల్గొండ బిడ్డలు జీవచ్ఛవాలుగా మారడానికి కారణం కాంగ్రెస్ పార్టీయే కారణమని విమర్శించారు. రైతుబంధు నిధులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందన్నారు.

2



## స్పందించకపోతే నేనే వస్తా..

- హైడ్రా కమిషనర్ రంగనాథ్

- సమస్యలు వింటున్న హైడ్రా కమిషనర్
- సమస్యలపై విచారణ చేపట్టకపోతే నాలుగో వారం నేనే వచ్చి క్షేత్రస్థాయిలో విచారణ చేపడతా
- రక్షించిన ప్రతీ భూమిలో ఈ స్థలం హైడ్రా ద్వారా పరిరక్షణ

2

హైదరాబాద్,జనవరి28,(నిజం చెపుతాం) సమస్యలు వింటున్న హైడ్రా కమిషనర్ ఈనాడు, హైదరాబాద్: రెండు వారాల్లో అధికారులు మీ సమస్యలపై విచారణ చేపట్టకపోతే నాలుగో వారం నేనే వచ్చి క్షేత్రస్థాయిలో విచారణ చేపడతానని రంగనాథ్ బాధితులకు భరోసా ఇచ్చారు.

## అమెజాన్ హైదరాబాద్ ఆఫీసులో 100 కోట్ల మోసం




- సరుకుల డెలివరీకి వెళ్లకుండానే వెళ్లివచ్చినట్లు బిల్లులు
- సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు ఫిర్యాదు చేసిన అమెజాన్

హైదరాబాద్,జనవరి28,(నిజం చెపుతాం) ప్రముఖ ఈ- కామర్స్ సంస్థ అమెజాన్ ను ఆ సంస్థ ఉద్యోగులే మోసం చేశారు. వినియోగదారులకు సరుకులను అందించే క్రమంలో నకిలీ బిల్లులు సృష్టించి రూ.102 కోట్లను కాజేశారు. ప్యాకేజీపై పేర్కొన్న చిరునామాలో వినియోగదారుడు లేడని చెబుతూ రవాణా చార్జీలు క్లెయిమ్ చేసుకున్నారు. హైదరాబాద్ ఆఫీసు కేంద్రంగా జరిగిన ఈ మోసంలో సంస్థ సిబ్బందితో పాటు గతంలో పనిచేసి మానేసిన వారి ప్రమేయం కూడా ఉందని అమెజాన్ ప్రతినిధి జీఎస్ అర్జున్ కుమార్ ఆరోపించారు. అమెరికాలో సరుకులు సరఫరా చేసే వారితో కలిసి ఈ మోసానికి పాల్పడ్డారని వివరించారు. ఈమేరకు సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు ఫిర్యాదు చేయగా.. అధికారులు మొత్తం 22 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## సెంచరీ కొట్టేందుకు సిద్ధమైన ఇస్రో..




జనవరి28,(నిజం చెపుతాం) నేడు వందో రాకెట్ ప్రయోగం సూళ్లూరుపేట, న్యూస్టుడే మొన్నటి వరకు విదేశాలతో పోటీపడిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో). ఇప్పుడు తనతో తానే పోటీ పడుతూ దూసుకెళ్తోంది. స్వదేశీ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ అత్యుత్తమ అంతరిక్ష సంస్థగా ఎదిగింది. తక్కువ ఖర్చుతో మెరుగైన ఫలితాలు సాధిస్తుందన్న పేరూ తెచ్చుకుంది. ఈ క్రమంలోనే బుధవారం వందో రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. జీఎస్ఎల్వీ- ఎఫ్15 రాకెట్ను నింగిలోకి పంపేందుకు అంతా సిద్ధం చేసింది.

## 16లోపు పిల్లలను థియేటర్లలోకి అనుమతించవద్దు

- వేళాపాళా లేని షోలకు పిల్లలు వెళ్లడం వల్ల వాళ్ల ఆరోగ్యంపై ప్రభావం పడుతోందని పేర్కొన్న పిటిషనర్ల తరపు న్యాయవాది
- సినిమా టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి అంశంపై హైకోర్టులో విచారణ
- తదుపరి విచారణ ఫిబ్రవరి 22కు వాయిదా

2




## థ్యాంక్యూ చంద్రబాబు గారూ.. మీ శిష్యుడికి అవగాహన కల్పించండి..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,జనవరి28,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలను ప్రస్తావిస్తూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ ఆసక్తికర పోస్టు చేశారు. ఇప్పుడీ ట్వీట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. గత దశాబ్ద కాలంగా ప్రగతిశీల ప్రభుత్వ విధానాల వల్ల దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని కేటీఆర్ అన్నారు. ఈ విషయాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అనేక సందర్భాల్లో ప్రస్తావించారని గుర్తు చేస్తూ ఆయన మాట్లాడిన వీడియోను తన ట్వీట్‌కు జోడించారు కేటీఆర్."థ్యాంక్యూ చంద్రబాబు గారూ.. దయచేసి ఈ



వాస్తవాన్ని జీర్ణించుకోలేని మీ పూర్వ శిష్యుడికి దీనిపై అవగాహన కల్పించండి" అని ట్వీట్‌లో రాసుకొచ్చారు.

## సులభతర వాణిజ్యంలో ఏపీని మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయండి

సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారన్న సీఎస్

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సమీక్ష

అమరావతి,జనవరి28,(నిజం చెపుతాం) సులభతర వాణిజ్యం విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గత పదేళ్లలో ఎక్కువ పర్యాయాలు దేశంలో మొదటి స్థానంలో నిలవడం జరిగిందని, ఆ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు సంబంధిత శాఖలు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశించారు. రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై సోమవారం రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు.



### మైనర్ ను గర్భవతిని చేసిన యువకుడు..



- రూ. 5 లక్షలకు పెద్దమనుషుల సెటిల్మెంట్
- నల్గొండ జిల్లాలో అమానవీయ ఘటన

2

## హైదరాబాద్‌లో మరో రెండు ఐటీ పార్కులు...

100 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన 'డ్యూ'



2

- సచివాలయంలో కంపెనీ ప్రతినిధులతో శ్రీధర్ బాబు సమావేశం
- ఐటీ పార్కుల్లో పని చేసే వారికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న శ్రీధర్ బాబు
- మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,జనవరి28,(నిజం చెపుతాం) హైదరాబాద్‌లో హైటెక్ సిటీ తరహాలో మరో రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సచివాలయంలో 'డ్యూ' సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కంపెనీ రూ.100 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఐటీ రంగంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని అన్నారు.

# సులభతర వాణిజ్యంలో ఏపీని మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయండి

**మొదటిపేజీ తరువాయి..**
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్ అనేది ప్రపంచ బ్యాంక్ గ్రూప్ స్థాపించిన ర్యాంకింగ్ వ్యవస్థ అని, వ్యాపారాలకు మెరుగైన, సరళమైన నిబంధనలు అందుబాటులో ఉంటే సులభతర వాణిజ్యానికి అవకాశం ఉంటుందని తెలిపారు. 2024లో పరిశ్రమ మరియు అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం నేతృత్వంలోని వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక (బీఆర్ఏపీ) 2024 ద్వారా వ్యాపారం చేయడంలో సౌలభ్యాన్ని పెంచడంపై భారతదేశం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. సులభతర వాణిజ్య విధానంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ఆ దిశగా ఆయా శాఖలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి ఏపీని మొదటి స్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బిజినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్ (బీఆర్ఏపీ) 2024కు సంబంధించి ఫిబ్రవరి 15 తుది గడువుగా నిర్ణయించిందని, కావున 10వ తేదీలోగా సంబంధిత శాఖలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు సంబంధించిన కంప్లయన్స్ ప్రక్రియను పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు సంబంధించి ఇంకా కొన్ని శాఖలు నోడల్ అధికారులను నియమించాల్సి ఉందని, వారిని వెంటనే నియమించాలని అన్నారు. తొలుత రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్ యువరాజ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

# స్పందించకపోతే నేనే వస్తా: హైడ్రా కమిషనర్ రంగనాథ్

**మొదటిపేజీ తరువాయి..**
సమస్యలు వింటున్న హైడ్రా కమిషనర్ ఈనాడు, హైదరాబాద్: రెండు వారాల్లో అధికారులు మీ సమస్యలపై విచారణ చేపట్టకపోతే నాలుగో వారం నేనే వచ్చి క్షేత్రస్థాయిలో విచారణ చేపడతానని రంగనాథ్ బాధితులకు భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు రక్షించిన ప్రతీ భూమిలో ఈ స్థలం హైడ్రా ద్వారా పరిరక్షించబడినట్లు బోర్డులు పాతాలని సూచించారు. సోమవారం బుద్ధభవన్లోని హైడ్రా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఎ.వి.రంగనాథ్ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. తమ ఇళ్ల స్థలాలను ప్లాట్లుగా మార్చి, ఇతరులకు విక్రయిస్తున్నారంటూ ఐలాపూర్ రామ గోపాల్నగర్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే సుమారు 700 ఇళ్లను నిర్మించారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రంగనాథ్ 78 మంది ఫిర్యాదులను స్వీకరించారు. అమీన్పూర్ పద్మావతి లేఅవుట్లో ఏపీ వైకాపా నేత కాటసాని రాంభూపాల్రెడ్డి ఆక్రమంగా నిర్మించిన ప్రహరీని ఇటీవల హైడ్రా కూల్చింది. తాజాగా అక్కడ కంచె నిర్మాణమైందంటూ బాధితులు హైడ్రాను ఆశ్రయించారు.

# ఫిబ్రవరి 17న కేసీఆర్ కప్ టోర్నమెంట్

**మొదటిపేజీ తరువాయి..**
తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తుంగ బాలు, కార్యక్రమ నిర్వాహకుడు కొంపెల్లి నరేశ్, నేతలు బోయపల్లి నాగరాజు, కురవ పుల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొంపెల్లి నరేశ్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా కేసీఆర్ జన్మదినమైన ఫిబ్రవరి 17న కేసీఆర్ కప్ టోర్నమెంట్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ క్రికెట్ పోటీలో విజేతగా నిలిచిన జట్టుకు రూ.30 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

# 16 ఏళ్ల లోపు పిల్లలు సినిమా థియేటర్లకు వెళ్లే వేళలపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**మొదటిపేజీ తరువాయి..**
తెలంగాణ హైకోర్టు పదహారేళ్లలోపు పిల్లలు సినిమా థియేటర్లకు వెళ్లే అంశంపై కీలక ఆదేశాలు జారీ చేసింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు పదహారేళ్లలోపు పిల్లలను థియేటర్లలోకి అనుమతించవద్దని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ విషయంపై అన్ని వర్గాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించింది. సినిమా టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి అంశంపై దాఖలైన పిటిషన్లపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా పిటిషనర్ల తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. వేళాపాలా లేని షోలకు పిల్లలు వెళ్లడం వల్ల వారి ఆరోగ్యంపై ప్రభావం పడుతోందని ధర్మాసనం దృష్టికి పిటిషనర్ తీసుకువచ్చారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలతో న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డి ధర్మాసనం ఏకీభవించింది. ఈ నేపథ్యంలో రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు పదహారేళ్లలోపు పిల్లలను థియేటర్లలోకి అనుమతించవద్దని ఆదేశించిన ధర్మాసనం, తదుపరి విచారణను ఫిబ్రవరి 22కు వాయిదా వేసింది.

# మైనర్ ను గర్భవతిని చేసిన యువకుడు..

**మొదటిపేజీ తరువాయి..**
కోర్టులో విచారణ జరుగుతుండగా పెద్ద మనుషులతో రాజీ యత్నం
ప్రేమించానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఓ మైనర్ ను గర్భవతిని చేశాడో యువకుడు.. తీరా వేరే అమ్మాయిని పెళ్లిచేసుకోవడంతో ఆ బాలిక పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. బాలికను మోసం చేసినట్లు నిర్ధారించే సాక్ష్యాలు బలంగా ఉండడంతో శిక్ష తప్పదని భావించిన యువకుడు కొత్త ఎత్తు వేశాడు. పెద్దమనుషులను రంగంలోకి దించి రూ.5 లక్షలతో కేసు నుంచి బయటపడే ప్రయత్నంచేశాడు. నల్గొండ జిల్లాలో జరిగిన ఈ అమానవీయ ఘటన వివరాలు.. జిల్లాలోని ఎరసానిగూడెం గ్రామానికి చెందిన ఓ బాలికను ఆరేళ్ల క్రితం చిప్పలపల్లి గ్రామానికి చెందిన వెంకన్న అనే యువకుడు ప్రేమించానని, పెళ్లిచేసుకుంటానని చెప్పి నమ్మించాడు. మాయమాటలతో మభ్యపెట్టి శారీరకంగా వాడుకున్నాడు. దీంతో బాలిక గర్భం దాల్చగా.. వెంకన్న మాత్రం వేరే పెళ్లి చేసుకున్నాడు. దీంతో పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశాడంటూ వెంకన్నపై బాలిక కట్టంగూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో పోలీసులు సదరు యువకుడిపై కేసు నమోదు చేసి వెంకన్నను కోర్టులో హాజరుపరిచారు. డీఎన్ఏ పరీక్షల్లోనూ బాలిక గర్భానికి కారణం వెంకన్నేనని తేలింది. దీంతో ఈ కేసులో శిక్ష తప్పదని భావించిన వెంకన్న పెద్దమనుషులతో రాజీకి ప్రయత్నించాడు. పెద్ద మనుషులు బాలిక శీలానికి ఖరీదు కడుతూ.. రూ.5 లక్షలు ఇవ్వాలని తీర్మానించారు. ఇందులో రూ.3.50 లక్షలు పెద్ద మనుషుల పేరుమీద బ్యాంకులో జమ చేసి, మిగతా రూ.1.50 లక్షలు కేసు ముగిసిన వెంటనే ఇచ్చేలా వెంకన్న డీల్ కుదుర్చుకున్నట్లు తెలిసింది.

# సూర్యాపేటలో మరో పరువు హత్య

**-దుండగులను కఠినంగా శిక్షించాలి**
**-మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్**



వలిగొండ జనవరి 28 (నిజం చెపుతాం)సూర్యాపేటలో యువకుడిని బండ రాళ్లతో మోది హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ మంగళవారం పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మామిళ్లగడ్డ ఎస్సీ మాల కులానికి చెందిన వడ్లకొండ కృష్ణ (30) అలియాస్ మాల బంటి, సూర్యాపేట మండలం పిల్లలమర్రికి చెందిన భార్గవి ప్రేమించుకున్నారు. ఆమె ప్రేమ విషయం తన తల్లిదండ్రులకు చెప్పగా కులాలు వేరు కావడంతో వారు ఒప్పుకోకపోవడంతో కృష్ణ, భార్గవి గత ఏడాది ఆగస్టులో ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం కృష్ణ సూర్యాపేటలోనే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ భార్గవితో కలిసి ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి బైరు మహేశ్ అనే మిత్రుడి నుంచి కృష్ణకు ఫోన్ రావడంతో ఇప్పుడే వస్తానంటూ భార్య భార్గవికి చెప్పి బయటకు వెళ్లిన కృష్ణ అదే రాత్రి హత్యకు గురయ్యాడని, కులాంతర వివాహం చేసుకున్నందుకు కక్ష పెంచుకున్న నా సోదరుడు నవీన్ ఈ హత్య చేసినట్లు మృతుని భార్య ఆరోపిస్తున్నందున ఆ దిశగా పోలీసులు దర్యాప్తు చేసి దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. గతంలో కూడా సూర్యాపేట కేంద్రంలో కులాంతర వివాహం చేసుకున్నాడని ప్రణయ్ ని దారుణంగా హత్య చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇలాంటి వైఫల్యాలకు కారణం పోలీసు వ్యవస్థ, ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రత్యేకమైన చట్టం తీసుకువచ్చి వారిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, పోలీసు వ్యవస్థకు ఉండాలన్నారు. ఇలాంటి పరువు హత్యలు పునరావృతం కాకుండా చూడాలని, ఆ దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# క్యూ న్యూస్ రిపోర్టర్ రవిని పరామర్శించిన టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



ఆలేరు జనవరి 28 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు క్యూ న్యూస్ రిపోర్టర్ ముల్లక్కల రవి కు ఇటీవల కంటి సర్జరీ జరిగింది. ఇట్టి విషయం తెలిసిన వెంటనే మంగళవారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ శానూర్ బాబా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి,ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకుని రవికు మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్,ఉపాధ్యక్షులు వంగరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న పవన్ సాయి హాస్పిటల్...



**- డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్**
నకిరేకల్ జనవరి 28 ( నిజం చెప్తాం )సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం జాజిరెడ్డిగూడెం కీ చెందిన కడారి లలిత కుమారస్వామి దంపతులు చాలా నిరుపేదలు ఉండటానికి ఇల్లు కూడా లేని పరిస్థితి జీవన ఉపాధి కోసం గొర్రెలు కాపు కాసుకుంటూ జీవనం సాగిస్తున్నారు బుధవారం రోజున సాయంత్రం వేరే ఊరు నుండి ఇంటికి వస్తుండగా పెరిక కొండారం దగ్గర యాక్సిడెంట్ అయ్యింది కడారి లలిత కి కాలు విరిగి నుజ్జు నుజ్జు అయ్యింది వారి భర్త కుమారస్వామికి తీవ్ర గాయాలు అయినాయి చికిత్స కోసం హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లగా చాలా పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని చెప్పగా డబ్బులు కట్టలేని పరిస్థితులు ఉండడంతో వారు మళ్లీ పవన్ సాయి హాస్పిటల్ కి రావడంతో నిరుపేదలను చూసి చలించిపోయి చాలా తక్కువ ఖర్చుతో వైద్యం చేసి కుటుంబానికి అండగా నిలిచిన
పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలెట్ శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు దేవుడులా ఆదుకున్నాడని జీవితాంతం రుణపడి ఉంటామని డాక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు....

# మోసం చేయడాన్ని కూడా చారిత్రాత్మకం అంటారేమోనని చురక

**మొదటిపేజీ తరువాయి..**
ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఎన్నో హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ హామీలపై గ్రామ సభల్లో ప్రజలు నిలదీస్తుంటే పాలకుల వద్ద సమాధానం లేదని కేటీఆర్ విమర్శించారు. రూ.49 వేల కోట్లలో పావు వంతు రుణమాఫీ కూడా కాలేదన్నారు. రైతుబంధు రూ.15 వేలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, ఆఖరుకు రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించారని మండిపడ్డారు. ఇలా మోసం చేయడాన్ని కూడా చారిత్రాత్మకమే అంటారేమో అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేషన్ కార్డుకు... రైతు భరోసాకు... కులగణనకు... ఇలా అన్నింటికి దరఖాస్తులు అని చెబుతున్నారని, ప్రస్తుతం రాష్ట్రంలో ఎవరైనా సంతోషంగా ఉన్నారా అంటే అది జిరాక్స్ సెంటర్ల వాళ్లు మాత్రమేనని వ్యంగ్యంగా అన్నారు

# హలో బిసి -చలో వరంగల్...




**-మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడపైన అర్జున**
మిర్యాలగూడ జనవరి 28 (నిజం చెపుతాం న్యూస్) ఫిబ్రవరి 2న వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో జరిగే బీసీల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని మిర్యాలగూడలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కరపత్రాలు పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడపైన అర్జున్ గారు , కోల సైదులు , తిరుమలగిరి అశోక్, దాసరాజు జయరాజు,హాజరై మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ లు. కల్పించాలని అలాగే ఈ, డబ్ల్యూ, ఎస్ రిజర్వేషన్ వల్ల బీసీలకు తీవ్ర ఇబ్బందులు. కలుగుతున్నాయని అలాగే పెండింగ్లో ఉన్నటువంటి బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్. తక్షణమే విడుదల చేయాలని అలాగే ప్రతి కోటాలో బీసీలకు సగభాగం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 2న వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో జరిగే మహాసభకు బీసీలందరూ పెద్ద ఎత్తున హాజరుకావాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో.. పుప్పాల సత్యం ,గంగాధర్, అంజి గౌడ్, రాంబాబు, సిద్ధం రాజు, సుదర్శన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# పరీక్షలకు ముందు ఇంటర్ ప్రశ్నపత్రం మార్పు సరికాదు

**-ఇంటర్ బోర్డ్ నిర్ణయాన్ని వెంటనే మార్చుకోవాలి......లింగంగౌడ్**
మిర్యాలగూడ జనవరి 28 (నిజం చెపుతాం న్యూస్)పరీక్ష ప్రశ్నా పత్రాలకు సంబంధించి ఎలాంటి మార్పులు చేయాలన్న విద్యా సంవత్సరం ప్రారంభంలోనే చేయాలి కానీ దానికి భిన్నంగా ఇప్పుడ్ ఇంటర్ బోర్డ్ మొదటి సంవత్సరం ఆంగ్ల సబ్జెక్ట్ ప్రశ్నపత్రాల నమూనాల మార్పు చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ లకు విద్యార్థులకు తెలియకుండా పరీక్ష పత్రం మార్పు చేయడం అంటే లక్షలాదిమంది పిల్లల భవిష్యత్తుతో ఆడుకోవడమేనని అన్నారు ఎవరైతే ఈ చర్యలకు పాల్పడ్డారో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జాజుల డిమాండ్ చేశారు



# స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లలో పారదర్శకత పాటించండి,రాజకీయ జోక్యం నివారించండి

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు దళిత సంఘాల వినతి**
యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 28(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా ఎస్సీ, ఎస్టీ,బిసి రిజర్వేషన్లు ప్రకటించాలని కోరుతూ...దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతు రావుకు వినతి పత్రం సమర్పించారు.రాజకీయ జోక్యం లేకుండా జనాభా ధమాషా ప్రకారం మాత్రమే గ్రామాలలో రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టాలని అప్పుడు మాత్రమే నిజమైన అర్హత ఉన్న గ్రామాల ఎస్సీ,ఎస్టీ, బీసీలకు న్యాయం జరుగుతుందని,అలాగే పారదర్శకత ఉంటుందని,వారు వినతి పత్రంలోపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఉప సర్పంచ్ ల ఫోరమ్ మాజీ జిల్లా అధ్యక్షుడు రేపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండలో కేసీఆర్ నడకలే రైతు సంక్షేమానికి నాంది





## - రేవంత్‌ను టార్గెట్ చేసిన కేటీఆర్

మిర్యాలగూడ జనవరి 28(నిజం చెపుతా%శీ% న్యూస్)నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు మహాధర్నా విజయవంతంగా జరిగింది. ఈ మహాధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఆయన రైతుల సమస్యలపై తక్షణమే న్యాయం చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వం మీద తీవ్ర విమర్శలు చేశారు.కేటీఆర్ వ్యాఖ్యలు:ఈ సందర్భంగా కేటీఆర్



మాట్లాడుతూ, "రైతు సంక్షేమానికి రైతుబంధు కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన మార్గదర్శి పథకమని, ఈ పథకం వల్లే రైతులు స్వావలంబనతో ముందుకు సాగుతున్నారని" చెప్పారు. అలాగే, "నాట్లప్పుడు రైతులకు పెట్టుబడిలా ఇచ్చే కేసీఆర్ లాంటి నాయకుడి పాలన గడచిపోతే, రేవంత్ మాదిరి నాయకులు ఓట్లప్పుడు రైతులను మోసం చేస్తారని" ఎద్దేవా చేశారు.రైతుబంధు పేరిట రేవంత్ రెడ్డి ప్రచారం చేసి, అనంతరం రైతుల బకాయిలను ఇంకా తీరుస్తామంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. "రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రద్దు చేసే అవకాశముందని, రైతులు ఎప్పటికీ అప్రమత్తంగా ఉండాలని" కేటీఆర్ సూచించారు.రైతు మహాధర్నాలో నేతల హాజరు:ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విజయసింహారెడ్డి, భాస్కరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. నల్లగొండ పట్టణం గులాబీ జెండాలతో ముస్తాబై రైతుల ఆత్మస్థైర్యాన్ని ప్రతిబింబించింది.జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు:"తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు రైతులే ప్రధాన మద్దతుదారులు. కేసీఆర్ నడకలే రైతుల రాజ్యాన్ని ఆవిష్కరించాయి. కానీ ఇప్పుడు కాంగ్రెస్ నేతలు కేవలం ఓట్ల కోసం మోసపూరితంగా వ్యవహరిస్తున్నారు," అని ఆయన వ్యాఖ్యానించారు.రైతులకు కేటీఆర్ విజ్ఞాపన:"నల్లగొండ పోరాటాల గడ్డగా చరిత్రలో నిలిచింది. మళ్లీ ఈ ప్రాంతం తెలంగాణ రైతాంగం ఉద్యమానికి వేదిక కావాలని" ఆయన పిలుపునిచ్చారు. "కేసీఆర్ పాలనలో రైతులకు ఏకకాలంలో పెట్టుబడి సహాయం అందుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నెత్తికెక్కించిందని" ఆయన అన్నారు.పోరాటానికి న్యాయం:ఈ ధర్నాకు అనుమతిచ్చిన హైకోర్టుకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. "మా పోరాటం న్యాయబద్ధంగా కొనసాగుతుందని, న్యాయానికి గౌరవం ఉన్న వ్యక్తులం న్యాయమే మాకు ప్రాధాన్యత" అని అన్నారు.

# డీటీఎఫ్ 2025 క్యాలెండర్,డైరీని ఆవిష్కరించిన ఎంఈఓ



రాజపేట,జనవరి28 (నిజంచెపుతాం)డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ (డీటీఎఫ్)2025 క్యాలెండర్,డైరీ నీ మంగళవారం రాజపేట మండలం వనరుల కేంద్రం లో ఎంఈఓ చందా రమేష్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డీటీఎఫ్ స్టేట్ కౌన్సిలర్ కట్ట ఎలేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తూ,సిపిఎస్ ను రద్దు చేయాలని డీటీఎఫ్ పక్షాన వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్,రాజపేట మండల డీటీఎఫ్ అధ్యక్షుడు కొత్తోజు నాగరాజు,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామశాఖ అధ్యక్షుడిని పరామర్శించిన దైద రవీందర్



నకిరేకల్, జనవరి 28,( నిజం చెప్తాం ):నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడు మలిగిరెడ్డి రంగారెడ్డి మరియు వారి సతీమణి ఇరువురులు ప్రమాదవశాత్తు గాయపడడంతో స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్.వారితో పాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి ,ఉపేందర్ రెడ్డి, మజీద్ ,వంటేపాక నక్షత్ ,సతీష్ ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినకీ ఆహ్వాన పత్రం అందజేసిన ఎమ్మెల



నకిరేకల్ జనవరి 28 ( నిజం చెప్తాం )ఫిబ్రవరి 03 నుంచి 09 వరకు నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవముల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేసిన.,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గౌరవ మందుల సామేలు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు..

# తక్షణ సాయం అందించండి ప్రాణాలు కాపాడండి



పార్వతీపురం, జనవరి 28(నిజం చెపుతాం ప్రతినిధి) : ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులకు తక్షణ సాయం అందించి ప్రాణాలు కాపాడాలని జిల్లా రవాణాశాఖాదికారి టి దుర్గా ప్రసాద్ రెడ్డి అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ప్రైవేట్ ఆసుపత్రులు, జన కూడలి ప్రదేశాలలో గుడ్ సామారిటన్ (తక్షణ సహాయం అందించే దయార్థ హృదయులు) పోస్టర్లను అతికించి గోల్డెన్ అవర్ లపై అవగాహనా కల్పించారు. ప్రమాదం జరిగిన గంటలోగా క్షతగాత్రులను దగ్గర ఉండి ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడే నిజమైన హీరో అని అయన అభివర్ణించారు. గాయపడిన వారి పట్ల కరుణ, సాయం చేసే మానవత్వం ఉండాలని తెలిపారు. క్షతగాత్రులకు సాయం చేసిన వారికీ ప్రభుత్వం అయిదు వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతి ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం శశి కుమార్, జి.సత్యనారాయణ, యన్.రమేష్ కుమార్, బి. కాశిరాం నాయక్, ఎ.వర ప్రసాద్, (ఎం.వి.ఐ),రవాణా శాఖ, అగ్నిమాపక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మహోత్సవ హెల్మెట్ ర్యాలీ...

కాకినాడ, జనవరి 28 (నిజం ప్రతినిధి): మంగళవారం ఉదయం కాకినాడ జిల్లా నూతన ఎస్పీ గా జి.బిందు మాధవ్, హెల్మెట్ ర్యాలీని జిల్లా పోలీస్ కార్యాలయం నందు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఉండడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చుని, హెల్మెట్ యొక్క ఆవశ్యకత తెలియజేశారు.ఈ ర్యాలీ జిల్లా కార్యాలయం నందు ప్రారంభమై భానుగుడి జంక్షన్, మెయిన్ రోడ్డు మీదుగా మసీద్ సెంటర్, బాలాజీ చెరువు సెంటర్, జెడ్పి జంక్షన్, నూకాలమ్మ తల్లి గుడి, భానుగుడి జంక్షన్ నుండి జిల్లా కార్యాలయమునకు చేరుకున్నారు. ఈ ర్యాలీలో కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ మరియు జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీధర్ ఒకే వాహనంపై హెల్మెట్ ధరించి ప్రయాణించారు. ఈ ర్యాలీలో కాకినాడ ఎస్ డి పి ఓ మనీష్ దేవరాజ్ పాటిల్ ఐపీఎస్ గారు పాల్గొన్నారు.ఈ ర్యాలీని ట్రాఫిక్ 1 ఇన్స్పెక్టర్ రమేష్, ట్రాఫిక్ 2 ఇన్స్పెక్టర్ రామారావు మరియు మోటార్



వెహికల్ ఇన్స్పెక్టర్ హరినాథ్ ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజ్ చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాంతి భద్రతల సిబ్బంది, పోలీస్ ట్రాఫిక్ సిబ్బంది, ఎన్ హెచ్ ఎ ఐ సిబ్బంది, మహిళా




రక్షక్, డాక్టర్లు,లారీ డ్రైవర్లు క్లీనర్లు మరియు ద్విచక్ర వాహనదారులు సుమారు 400 మంది ర్యాలీలో పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు అమలు చేయలేని కూటమి ప్రభుత్వం (తెదేపా జనసేన బిజెపి) రాజీనామా చేసి ప్రజల తీర్పు కోరాలి...

## - పౌరసంక్షేమసంఘం

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 28 :-..ఏపి కి రూ.9.75లక్షల కోట్ల అప్పులున్న విషయం కూటమి ప్రభుత్వానికి (తెదేపా జనసేన బిజెపి పార్టీల ఎమ్మెల్యే ఎంపి లకు) గత సార్వత్రిక ఎన్నికలకు ముందు తెలియని విషయం కాదని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. ఎన్నికలకు ముందు రాబోయే అయిదేళ్ళ కాలానికి పదిలక్షల కోట్ల విలువ జేసే పలు పథకాల హామీలు ఇచ్చి వాటిని ఇప్పుడు నెరవేర్చలేమ ని చేతులు ఎత్తేయడం దగాకోరుతనంగా వుందని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయలేని కూటమి ప్రభుత్వం రాజీనామా చేసి ప్రజల తీర్పు కోరడం గౌరవప్రదంగా వుంటుందన్నారు. గడచిన 8నెలల కాలంగా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు వంద నుండి నూట ఏభై శాతం పెరిగాయన్నారు. కరెంటు చార్జీల భారాలు ఎక్కువయ్యా యన్నారు. డి ఎస్ సి నిర్వహణ అరుంధతి నక్షత్రంగా వుందన్నారు. సచివాలయం వాలంటీర్లు రెండు లక్షల ఏభై వేల మంది రోడ్డున పడ్డారన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసిన లక్షా ఇరవై ఐదు వేల మంది నిరు ద్యోగులయ్యారన్నారు. అవుట్ సోర్సింగ్ కార్మికులకు కాంట్రాక్ట్ బేస్ ఉద్యోగులకు నెలల తరబడి బకాయిలతో జీతాలు అందడం లేదన్నారు. ఆశా వర్కర్లకు అంగన్ వాడీలకు మిడ్ డే మీల్స్ కార్మికుల హామీలు నెరవేర్చడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సిపీసి జీపీసి సమీక్ష లేకుండా ఐ ఆర్, పి ఆర్ సి, డి ఎ బకాయిలు చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వ పథకాలు ఆగిపోవడం వలన మధ్యతరగతి సామాన్యులకు విద్య వైద్యం ఆర్థిక సహాయం ఉపాధి కరువయ్యింద న్నారు. స్కూల్ ఫీజులు చెల్లించలేని ఇబ్బంది ల్లో పేరెంట్స్ తల్లడిల్లు తున్నారన్నారు. వైద్య విద్యను ప్రయివేటు పరం చేయడం వలన సామాన్యులకు వైద్య విద్య సీట్లు దక్కడం లేదన్నారు. నగరాలు పట్టణాల్లో ఇంటి పన్నుల భారం మరింత ఎక్కువయ్యిందన్నారు. మార్కెట్ విభజనతో భూమి ధర రిజిస్ట్రేషన్ రేట్లు భారీగా పెంచడం వలన భారం ఎక్కువ కానుంద న్నారు. రోజుకు మూడు సార్లు చెత్తలు తరలించే పనులు జరగడం లేద న్నారు. రోడ్లుడ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టడం లేదన్నారు. గ్రామాల్లో అభివృద్ధి గుళ్ళల్లో అరచేతి ప్రసాదం చందంగా వుందన్నారు. సామాన్య మధ్య తరగతి ప్రజలకు కొనుగోలు శక్తి పూర్తిగా తగ్గిపోయిందన్నారు. మద్యందుకాణాల వద్ద ఓపెన్ బార్ తరహాగా విచ్చలవిడిగా తాగిస్తు న్నారన్నారు. పేకాట క్లబ్ లు గుండాటలు జూదాలు కోడి పందాలు వంటివి వీలున్న చోట నిత్యం జరిగే క్రీడలుగా తయారు కాబడ్డాయ న్నారు. బెనిఫిట్ షో లు పేరిట పేదల డబ్బును దోచిపెడుతున్నారన్నా రు. పి4 ప్రణాళిక పేరిట విజన్ 2047 డ్రోన్ కెమెరాల తెర చూపిస్తూ పబ్బం గడుపుతున్న ఎపి ప్రభుత్వ తీరు వలన దావోస్ పర్యటనలో ప్రపంచ పారిశ్రామిక వేత్తలు సైతం ఎటువంటి పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రాలేదన్నారు. 5ఎత్తి పోతల పథకాలతో నిర్మిస్తున్న అమరావతి ప్రపంచ స్థాయిలో 8వ వింతగా సంపూర్ణఅప్పుల రాజధానిగా నిలిచి పోవడం తప్ప ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ చేయమన్న ప్రభుత్వ ప్రకటన లేకుండా ప్యాకేజీ



డొల్ల వలన ఎటువంటి భరోసా లేదన్నారు. పోలవరం నిర్వాసితుల వెతలు తీర్చని పనుల వలన అరచేతి వైకుంఠంగా ప్రకటనలకే పరిమితం అవుతున్నదన్నారు. ఒక పక్క డబ్బులు లేవంటూనే ప్రపంచ బ్యాంకు ఆసియా బ్యాంకు హడ్కో రుణాలు తేవడం నిస్సిగ్గుగా వుందన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా వున్న కూటమి పార్టీలు తెదేపా జనసేన గ్రాంట్లు తీసుకువచ్చే ధోరణి ప్రత్యేక హోదా సాధించే ప్రగతి లేకపోవడం వలన ప్రజల్లో ఎన్నికల నాటి అభిమానం పూర్తిగా కొల్పోయింద న్నారు. ప్రకటించిన ఎన్నికల హామీలు అమలు చేయకుంటే వేసవి ఎండల నుండి అన్ని వర్గాల ప్రజలు నిరుద్యోగులు రైతులు కార్మికులు ఉద్యోగులు శ్రామికులు మహిళలు పేదలు ముఖ్యంగా మధ్య తరగతి వర్గాలు రోడ్డెక్కి నిరసించే సునామీ ప్రవాహం తప్పదన్నారు.

# శంబర జాతర ఏర్పాట్లను పరిశీలించిన పీఓ...

పార్వతీపురం, జనవరి 28(నిజం చెపుతాం ప్రతినిధి) : ఉత్తరాంధ్రుల ఆరాధ్య దేవత, కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి పోలమాంబ జాతరకు విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మక్కువ మండలం శంబర పోలమాంబ సిరిమాను పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ ఉత్సవాలకు మక్కువ మండలమే కాక చుట్టు పక్కల ప్రాంతాలు, ఒడిషా,చత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. మంగళ, బుధవారాల్లో అధిక సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో భక్తుల రద్దీ దృష్ట్యా రానూ పోను రవాణా, భక్తుల దర్శనార్థం క్యూలైన్లు ఏర్పాట్లు చేయాలన్నారు. మహిళల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్నానపు గదులు, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలు ఏర్పాట్లను పరిశీలించిన ఆయన ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్ట బందోబస్తు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్కేటింగ్ రజిత పతక విజేతకు జిల్లా కలెక్టర్ అభినందనలు...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 28 :- ..మైసూర్ లో 2024-డిసెంబర్ 10 తేదిన జరిగిన 62 వ జాతీయ రోలర్ స్కేటింగ్ చాంపియన్ షిప్ లో రజిత పతక విజేత అయిన తూరంగి అల్లూరి సీతారామరాజు కాలనీ నివాసి అరదాడి మహీధర రాజ్ కుమార్ ను కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలీ తమ ఛాంబర్ లో రజిత పతకంతో అభినందించారు. ఈసందర్భంగా వారు మట్లాడుతూ రాజ్ కుమార్ జాతీయ స్థాయిలో మరింతగా రాణించాలని ఆశీర్వదించారు. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని కలెక్టర్ తెలియ జేశారు. జిల్లా స్పోర్ట్స్ అధికారి బి శ్రీనివాసరావు, తూరంగి స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ , విజేత తండ్రి అరదాడి సత్తిబాబు, అల్లూరి సీతారామరాజు కాలనీ నివాసి చింతపల్లి అజయ్ కుమార్, కురుపూడి వీరబాబులు మరోక ప్రకటనలో విజేత రాజ్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం



**- తుమ్మలపల్లి రమేష్ గారి ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్విరామంగా జగ్గంపేట సెంటర్లో నిర్వహన**

కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 28:- ...జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 400 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం లో రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు, అంకం ఓం , గంధం శ్రీనివాస్, సత్తి సోమరాజు,రాపెటీ చిట్టిబాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేసిన శ్రీఫౌండేషన్స్ వ్యవస్థాపకుడు కాళ్ళా శీను



నిజం న్యూస్ బిక్కవోలు మండల ప్రతినిధి జనవరి 28 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంగ్రామంలో శ్రీ సబ్బెల్ల బుల్లయ్య రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023- 24సంవత్సరమునకు గాను ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ తృతీయ బహుమతులు మరియు ఆర్ట్స్, స్పోర్ట్స్, క్రమశిక్షణ, డిజేబుల్ విద్యార్థులకు మొత్తం 20మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ శ్రీ ఫౌండేషన్స్ వ్యవస్థాపకుడు దొంతమూరు గ్రామానికి చెందిన కాళ్ళాశీను అందజేశారు ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు కెవి రాఘవులు మాట్లాడుతూ విద్యార్థులకు బహుమతులిచ్చి ప్రోత్సహిస్తున్న శ్రీ ఫౌండేషన్స్ వ్యవస్థాపకుడు శీనుని అభినందించారు ఈ కార్యక్రమం గత కొన్ని సంవత్సరాలుగా స్వతంత్ర దినోత్సవంరోజునా జరుగుతుందని ఈ సంవత్సరం కొన్ని అనువార్య కారణాలవల్ల ఇప్పుడు అందజేశాడని ఇకముందు కూడాఇలాగేకొనసాగిస్తారని ఆయనతెలియజేసినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

# రైతుల ఆదాయం పెంచేందుకే ప్రభుత్వం పశుపోషణను ప్రోత్సహిస్తోంది : మాజీమంత్రి ప్రత్తిపాటి

**- నేటి యువత వ్యవసాయం, పశు పోషణపై ఆసక్తి చూపడం శుభపరిణామం : పుల్లారావు.**





నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (అమరావతి):రాష్ట్ర రైతాంగానికి అదనపు ఆదాయం అందించాలన్న సదుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం మేలుజాతి లేగ దూడల పోషణ దిశగా అన్నదాతల్ని ప్రోత్సహిస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. యడ్లపాడు మండల కేంద్రంలో ఏపీ పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖ సంయుక్తంగా నిర్వహించిన మేలుజాతి లేగ దూడల ప్రదర్శన కార్యక్రమానికి మాజీ మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో తొలుత లేగదూడలు..గొర్రెలు.. మేకల్ని పరిశీలించిన మాజీమంత్రి, కొన్నింటికి స్వయంగా టీకాలు వేసి, వాటి ఆరోగ్యంపై అధికారుల్ని ఆరాతీశారు. ఎక్కువ పాలదిగుబడి సాధిస్తున్న రైతులను పేరుపేరునా ప్రశంసించి వారికి బహుమతులు అందచేశారు. అనంతరం గ్రామస్తుల్ని, రైతుల్ని ఉద్దేశించి మాట్లాడారు. రైతులు వ్యవసాయాన్ని ఎంత శ్రద్ధగా, పట్టుదలతో చేస్తున్నారో, అదేవిధంగా పశుపోషణ చేపట్టాలని ప్రత్తిపాటి సూచించారు. పంట దిగుబడులు తగ్గిపోయి నష్టం వసుంది కానీ, పశువులు.. గొర్రెలు.. మేకలు.. కోళ్ల పెంపకంతో ఎలాంటి నష్టం రాదన్నారు. పాడిపంట సమృద్ధిగా ఉన్న ఇళ్లు ఎప్పుడూ కళకళలాడుతుంటాయన్న ఆయన ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమంలో పశువైద్యసేవలు, వెటర్నరీ మందులు ఉచితంగా అందచేస్తున్న విషయాన్ని రైతులు గ్రహించాలన్నారు. పశుపోషణ, జీవాల పెంపకంపై ప్రభుత్వాలు అందించే పథకాలు, సబ్సిడీల గురించి రైతులు తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. వ్యవసాయంలో ఉండే ప్రశాంతత, సంతృప్తి మరే పనిలోనూ ఉండదని ఆయన చెప్పారు. నేటి యువత వ్యవసాయం, పశువుల పెంపకంపై ఆసక్తి చూపడం శుభపరిణామమని పుల్లారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉపసంచలకులు పి. రామారావు, సహాయ సంచాలకులు టీ.శ్రీనివాసరావు, జి.రామ్మోహన్ రావు, డాక్టర్ రాధాకృష్ణ, జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు కామినేని సాయి బాబు, కుర్రా రత్తయ్య, పోపూరి రాఘవరావు, పొపురి రామారావు, వెంకట రతయ్య, అధికారులు డాక్టర్ లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ 4వ మహాసభల కరపత్రం ఆవిష్కరణ...




తంగళ్లపల్లి, జనవరి28, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలంలోని మోడల్ స్కూల్లో ఎస్ఎఫ్ఐ 4వ మహాసభల కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5, 6 తేదీలలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాల్గవ మహాసభల కరపత్రాలు స్థానిక మోడల్ పాఠశాలలో ఆవిష్కరించడం జరిగింది. జిల్లాలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థుల పక్షాన నిలబడుతూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రి కేటాయించ కపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా మండలం లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధి కొరకు నూతన కర్తవ్యాలు తీర్మానాల రూపొందించుకొని జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి నాలుగవ ఎస్ఎఫ్ఐ మహా సభలు ఉపయోగ పడతాయని అన్నారు. ఇట్టి మహా సభలను జిల్లాలో విద్యార్థులు మేధావులు ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్, మండల నూతన అధ్యక్ష, కార్యదర్శి శెట్టగిరి సందిష్, వంగ మణికంఠ ఉపాధ్యక్షులు యశ్వంత్, గల్స్ కన్వీనర్ అడేపు అశ్విని కళాశాల అధ్యక్ష కార్యదర్శి అరుణ్, కీర్తన, ధనుష, బట్టి హరికృష్ణ, విద్యార్థులు తదితరుల పాల్గొన్నారు.

# ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నిక



ఇల్లంతకుంట జనవరి28( నిజం చెపుతాం ) ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామంలో ఎం అర్ పి ఎస్ మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో.మాదిగల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో, కన్వీనర్,సావనపెల్లి రాకేష్ మాదిగ మాట్లాడుతూ.ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ.ఫిబ్రవరి 07 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన కు ప్రతి మాదిగ బిడ్డ, మేధావులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, సంకన డప్పు వేసుకొని పెద్ద ఎత్తున తరలి రావడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.. అనంతరం ఎం ఆర్ పి ఎస్ దాచారం గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులను,కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు గా.బర్ల దేవరాజుఉపాధ్యక్షులు గా బర్ల సంజీవ్ కట్కూరి ముత్యం,బర్ల భానుప్రధాన కార్యదర్శి బర్ల శ్రీనివాస్ సహాయ కార్యదర్శులు తదితరులను కార్యవర్గ సభ్యులు గా నియమించడం జరిగింది ఈ కార్యక్రమం లో తడ్కపెల్లి భూమయ్య,పసుల వెంకట్,కోలపురం మహేష్ గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

# నర్సింహులపల్లె లో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



తంగళ్లపల్లి జనవరి 28, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం నర్సింహులపల్లె గ్రామంల మహిమల రాంరెడ్డి కి రూ.60,000 ల సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారునికి అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. నిరుపేద కుటుంబాలకు ఆపన్న హస్తంగా సీఎంఆర్ఎఫ్ స్కీమ్ నిలుస్తుందని పేర్కొన్న నాయకులు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పూర్మని మంజుల రాం లింగారెడ్డి కి మండల అధ్యక్షుడు టోనీ కి బొంగరపు జనార్ధన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినా లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్యాక్స్ వైస్ చైర్మన్ బొంగరం శ్రీనివాస్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డిమల్ల నర్సయ్య, బీసీ సెల్ మండల్ ప్రెసిడెంట్ కావటి మల్లయ్య, పాతూరి నర్సింహ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దేవిరెడ్డి మంద దేవయ్య పోచయ్య రాజయ్య కొమురయ్య పాల్గొన్నారు.

# ఒక్క గ్రామానికే భరోసా విడ్డూరం...

**- బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు బుర్ర సూర్య గౌడ్**

ఇల్లంతకుంట జనవరి28(నిజం చెపుతాం) రైతు భరోసా ప్రతి ఎకరానికి ప్రతి రైతుకి ఇస్తాం అని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు మరిచి నేడు మండలానికి ఒక్క గ్రామం లో అర కోర గా భరోసా కల్పించి రైతులకు భరోసా ఇచ్చాం అని చెప్పడం విడ్డూరంగా ఉంది అని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు బుర్ర సూర్య అన్నారు ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వం గా ముద్ర వేసుకోవడం జరిగింది అని, ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో లో రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం చేయానికి సిద్ధంగా ఉన్నారు అని పేర్కొన్నారు...

# 430 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత



గూడూరు ప్రతినిధి జనవరి 28 నిజం చెబుతాం గూడూరు మండలం లోని అప్ప రాజు పల్లి గ్రామంలో రాజరాజేశ్వరి మిల్లులో విశ్వాసనీయ సమాచారం మేరకు ఒక లారీ బియ్యం పిడిఎస్ పట్టుకోవడం జరిగిందని ట్రాన్స్ ఫోర్స్ ప్రభాకర్ రావు తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి సోమవారం రాత్రి సుమారు 12 గంటల ప్రాంతంలో నమ్మదగిన సమాచారంతో దాడులు నిర్వహించి పట్టుకోవడం జరిగిందన్నారు ఈ దాడిలో ఓ లారీ బియ్యం పట్టుకుని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు సుమారు 430 బస్తాల దొడ్డు రేషన్ బియ్యం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ దాడిలో జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్ సివిల్ సప్లై ట్రాన్స్ ఫోర్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మందకృష్ణ మాదిగకు పెద్ద మాదిగోడై
# నిలిచిన మానవతవాది మాల జెట్టి ధర్మరాజు ఎక్కడ!!



**- ప్రజా సంఘాలు, కుల సంఘాలు రాజకీయ నాయకులు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 28 (నిజం చెపుతాం)నాగర్ కర్నూలు జిల్లాపేద కుటుంబంలో జన్మించినటువంటి ఒక దళితుడైన మాల కులస్తుడు అయినా ఆయనకు కులం అంటే తెలవదు. ఎక్కడ అన్యాయం జరిగినా మోసం జరిగిన, అక్కడ నిలబడి ఎదిరించిన వ్యక్తి జెట్టి ధర్మరాజు. అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ ఉద్యమ నాయకుడు ఎదిగిన జెట్టి ధర్మరాజు. ఆయన ఉద్యోగరీత్యా అనేక కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంఘాలకు అందుబాటులో ఉంటూ అనేక గొప్ప గొప్ప కార్యక్రమాలు చేస్తూ ఈరోజు ప్రజలు మరియు ప్రజా సంఘాల వారి మాటల్లో,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన ఫలాలు ఈరోజు ఎవరు అనుభవిస్తున్నారు ఇది సబండ వర్గాల 59 కులాలుకు చెందాలని ఆకాంక్ష ఆయన కోరిక, అంబేద్కర్ అందించిన ఈ పలాలకు అనుకూలంగానే జెట్టి ధర్మరాజు 59 కులాలతోపాటు మీది మిగతా వర్గాలకు సమానంగా అందాలని ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేశారు.జెట్టి ధర్మరాజు కులాలకు మతాలకు అతీతంగా ఎన్నో ఉద్యమాలు చేసి పేద దళిత బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచాడు. అదే క్రమంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం మందకృష్ణ మాదిగ ఉద్యమానికి సంపూర్ణంగా మద్దతిచ్చి,ఆనాడు ఢిల్లీలో జరిగిన ఏబిసిడి వర్గీకరణకు మద్దతుగా జంతర్మంతర్ దగ్గర సంఘీభావం తెలుపుతూ జాతీయ అధ్యక్షుడిగా మంద కృష్ణ మాదిగ తో కలిసి దీక్ష చేయడం జరిగింది. ఈ యొక్క సామాజిక ఫలాలు సమానంగా పంచడానికి కొంతమంది మాలలు ఎమ్మార్పీఎస్ కు మద్దతిస్తుంటే, మిగతా మాలలు అక్కడే ఆరు టెంట్లు వేసి వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. ఇది సమాజానికి కానీ మందకృష్ణకు తెలుసు మాదిగ, మరియు ఇతర కులాలకు కూడా తెలుసు, మరి అక్కడ నుంచి జెట్టి ధర్మరాజు అనేక ఉద్యమాలతో పాటు ఉద్యోగం చేస్తూ అంబేద్కర్ ఇచ్చిన ఫలాలను అందరికీ సమానంగా పంచే విధంగా అనేక సేవలు చేయడం జరిగింది. ఆ ఉద్యోగం మెరకే ప్రజలకు సేవ చేస్తూ తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పుస్తకాలు, బట్టలు, స్కూల్ ఫీజు,అనాధలకు కూడా వైద్య పరంగా ఎన్నో ఆర్థిక సహాయాలు చేస్తూ వారి వైద్య పరంగా వారికి మందుల తోపాటు ఎన్నో సేవలు చేస్తూ ఉన్నారు. అదేవిధంగా మహిళలపై అత్యాచారాలు అరికడుతూ దోపిడీలకు వ్యతిరేకిస్తూ దళితులపై దాడులను ఖండిస్తూ, గుడిలోకి ప్రవేశించే విధంగా దళితులను చైతన్య పరుస్తూ అనేకమైనటువంటి కార్యక్రమాలు చేయడం జరిగింది. అదేవిధంగా కుల నిర్మూలన కోసం ఎన్నో కులాంతర వివాహాలు చేశారు. మరియు వారికి చేదోడు, వాదోడుగా ఉంటూ ఆర్థిక సహాయం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వర్గీయ పుట్టపాక మహేంద్ర నాథ్, మరియు మరియు మల్లు అనంతరమ్ వారి నాయకత్వంలో పనిచేశారు. ఎమ్మార్పీఎస్ లో పెద్ద మాదిగోడై పని లై గమ్ము బకెట్లు ఇప్పించినారు. కృష్ణ మాదిగ పాదయాత్ర చేస్తే ఆయన కాళ్ళకు బుగ్గలు వస్తే ఆయన కాళ్లు నా తొడ మీద పెట్టుకొని చెప్పులు తొడిగీన ధర్మరాజు,ఏబిసిడి వర్గీకరణకు ముందుండి ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమ చరిత్ర కలిగిన వ్యక్తి ధర్మరాజు. ఎంతోమంది పేదల సమస్యలను తీర్చాడు. ఇలాంటి వ్యక్తి ఏబిసిడి వర్గీకరణతో పాటు తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశాడు. ఆనాడు జరిగినటువంటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ఉద్యమం ఎగిసిపడుతున్న వేళ కెసిఆర్, కోదండరాం ,కృష్ణ మాదిగ, పిలుపు మేరకు సొంత ఖర్చులతో ఎన్నో లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ వంటావార్పు, రైలు రోకో, సకలజనుల సమ్మె, రాస్తారోక్, చేశారు. అక్రమ అరెస్టులకు బలై తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తిన ఎగసి పడే విధంగా పోరాటం చేశారు.తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ ద్రోహులకు పదవులు వచ్చాయి కానీ ధర్మరాజు ఏ రోజు కూడా పదవి ఆశించకుండా తెలంగాణ ఉద్యమం కోసం పనిచేశారు. కెసిఆర్, హరీష్ రావు, కవితకు, మరి ధర్మరాజు ఎందుకు గుర్తుకు రాలేదు. కే సి ఆర్ అహంకారంతో టిఆర్ఎస్ పార్టీ ఓటమిపాలైంది. కాంగ్రెస్ పార్టీ గెలిచింది. కానీ గోరేటి వెంకన్నను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను హక్కున చేర్చుకున్నది.అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం.జట్టి ధర్మరాజును దూరం పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఈ



సమాజం, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆనాడు కష్టకాలంలో జట్టి ధర్మరాజు అనేక బాధలు అనుభవిస్తూ నక్సలైట్లకు అన్నం పెట్టకపోతే వాళ్లు హింసించేవారు అన్నం పెడితే పోలీస్ వ్యవస్థ భయభ్రాంతులకు గురి చేసేది. అలాంటి కష్టతరంలో కూడా ప్రజాస్వామ్యబద్ధంగా ధర్మరాజు పోరాడాడు. ఇన్ని పోరాటాలు చేసినా జెట్టి ధర్మరాజు, మందకృష్ణ మాదిగకు ఎందుకు గుర్తుకు రాలేదు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొంతమంది మాలలు ధర్మరాజు ఎంఆర్పిఎస్ కు మద్దతు ఇచ్చినందుకు మిగతా కొంతమంది మాల ఎమ్మెల్యేలు ఎమ్మార్పీఎస్ సపోర్టు ఇచ్చినందుకు జెట్టి ధర్మరాజును అనగదొక్కారు. కానీ మందకృష్ణ మాదిగ ఎందుకు గ్రహించలేకపోతున్నారు.అని ప్రజల ఆవేదన,మరి కృష్ణ మాదిగ ధర్మరాజును కాపాడుకోవడానికి ఎందుకు గుర్తుకు రాలేదు అని ప్రజల ఆవేదన. కృష్ణ మాదిగ ప్రతి సభలో మాలలను మనువాదులను అంటున్నారు వర్గీకరణకు వ్యతిరేకించిన వాళ్లను మనువాదులు అనాలి. కానీ జెట్టి ధర్మరాజు వర్గీకరణకు మద్దతు ఇచ్చినందుకు తమతో పాటు మేధావులు ఉన్నారు కదా వాళ్లను వీళ్ళు అంబేద్కర్ రిస్టులు మానవతావాదులు అని ఎందుకు సభలో కానీ ఎందుకు అంట లేవు. ధర్మరాజు ఉద్యమాలకే గర్భగుడి లాంటివాడు. ధర్మరాజు లాంటి వారు గల్లి నుండి ఢిల్లీ వరకు జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తి కానీ మందకృష్ణ మాదిగ ఎందుకు గుర్తించలేదు. అన్ని రాజకీయ పార్టీలు ధర్మరాజును వాడుకొని వదిలేశాయి. కానీ ఎమ్మార్పీఎస్ ధర్మరాజును వాడుకున్నట్లు,వదిలేసినట్లు ఇది ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు మరియు సంఘాలు అడుగుతున్నాయి. అదేవిధంగా కిన్నర మొగులయ్య కు అన్ని విధాలుగా ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. ఇలాంటి ఎంతో మందికి సహాయం చేసిన చరిత్ర కలిగిన వ్యక్తి జట్టి ధర్మరాజు. ఇలాంటి వ్యక్తిని ధర్మరాజు గారిని పార్టీ గుర్తించలేకపోయినా ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ ఉద్యమాల సూర్యుడిగా నిలిచినావు కదా ఇలాంటి మరో ఉద్యమ నాయకుడు కాపాడుకోవాల్సిన అవసరం మీకు ఉందా లేదా ఉంటే జెట్టి ధర్మరాజును నీ దగ్గరకు చేర్చుకుంటలేవు అని ప్రజలు ప్రజా సంఘాలు ఇతర రాజకీయ నాయకుల ఆవేదన. నాగర్ కర్నూల్ జిల్లాలో జెట్టి ధర్మరాజు ఒక ఉన్నతమైన నాయకుడు ప్రజా సంఘాలు మెచ్చే విధంగా పనిచేసే నికారస్పైన నాయకుడు ఇలాంటి గొప్ప నాయకుడు దొరకడం ప్రజలకు చాలా అదృష్టం. ఇప్పటికీ కూడా జెట్టి ధర్మరాజు ఏబిసిడి వర్గీకరణ జరగాలని ఆయన ఒక ఆశయం ఆవేదన బడుగు బలహీన వర్గాలు వర్గీకరణ జరుగుతేనే మేలు జరుగుతుందని భావించిన వ్యక్తి జెట్టి ధర్మరాజు. కానీ కొంతమంది మాలలు ఏబిసిడి వర్గీకరణను వ్యతిరేకించిన ధర్మరాజు మాత్రం ఏబిసిడి వర్గీకరణ జరిగి తీరాలని ఆయన కోరుకుంటున్నాడు. ఏబిసిడి వర్గీకరణ జరిగితేనే 59 ఉపకులాలు వారి కుటుంబాలు బాగుపడతాయి. అని జెట్టి ధర్మరాజు ఆవేదన. ఇలాంటి నాయకుడిని మందకృష్ణ మాదిగ గుర్తించవలసిందిగా ప్రజల యొక్క ఆలోచన విధానం. తల్లి ప్రేమ లాంటి నాయకత్వం వహించిన కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు గుర్తించలేదు కానీ ఎమ్మార్పీఎస్ కృష్ణ మాదిగ గుర్తిస్తారా గుర్తించారా అని ప్రజలు అడుగుతున్నారు.

## మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతికి గౌరవం

**- పెబ్బేరు మండలం దళిత నాయకులు**




పెబ్బేరు మండలం రిపోర్టర్28 (నిజం చెపుతాం)కేంద్ర ప్రభుత్వం శ్రీ మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు రావడానికి స్వాగతిస్తూ హర్షిస్తూ..... పెబ్బేరు ప్రెస్ క్లబ్లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..,... ప్రజాసేవకు పద్మశ్రీ అవార్డు వచ్చిందని. శ్రీ మందకృష్ణ మాదిగ ఈ రాష్ట్రంలో దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ఎంతో ఉందని మరో అంబేద్కర్ లా దళిత జాతుల కోసం 1994 సంవత్సరం నుంచి దండోరా ఉద్యమాన్ని స్థాపించి 40 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో దండోరా ఉద్యమం ద్వారా అనేక సంక్షేమ పథకాలు సాధించి ప్రజలకు అందించారని వారు అన్నారు, ఆరోగ్యశ్రీ వృద్ధులు, వితంతువులకు, వికలాంగులకు, పెన్షన్స్ తో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రజలకు ఆయన చేసిన కృషి చరిత్రలో ఎంతో గొప్పగా చెప్పుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కావున శ్రీ మందకృష్ణ మాదిగ గారిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి అవార్డు ప్రకటించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ..... శ్రీ మందకృష్ణ మాదిగ కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు... కార్యక్రమంలో దళిత నాయకులు రాజశేఖర్, పెద్దింటి వెంకటేష్, ఎద్దుల సాయినాథ్, మాలేపల్లి మన్నెం, మధు, గోపి బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడికి ఆర్థిక సాయం



గోపాల్పేట్ మండల్ రిపోర్టర్ తేదీ 29 మంగళవారం (నిజం చెబుతాం) బోర్డ్ ఆఫ్ డిజేబుల్డ్ క్రికెట్ అస్సోసియేషన్ ఆఫ్ ఇండియా తరపున ఫిబ్రవరి 14-18 వ తేదీ వరకు నేపాల్ లో జరగబోయే 3 %ు20 ు 2 ాణ×% మ్యాచ్లకు టీంఇండియా తరపున సెలెక్ట్ అయిన గోపాల్ పేట మండల కేంద్రానికి చెందిన కే.బి ప్రభాకర్ ను %ాం×చీజు-ూా ా×ఖీజు చీ+ూ% ఫౌండర్ శ్రీమతి బాదగౌని మానస గౌడ్ గారు అభినందించి, తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ ఎదుగుదలకు ఆర్థికంగా అండగా ఉంటానని హామీ ఇవ్వటం జరిగింది.పత్రికల ప్రకటన ఆధారంగా,తాడిపర్తి %ు% గోపాలపేట గ్రామాల యువకులు ప్రభాకర్ ఆర్థిక పరిస్థితిని మానస గౌడ్ గారి దృష్టికి తీసుకురావటం జరిగింది.ఈ సందర్భంగా 50,000/- నగదు బహుమతి మరియు 25,000/- విలువ గల ప్రొఫెషనల్ (క్రికెట్ కిట్) ను ప్రభాకర్ కు అందించి భవిష్యత్తుల్లో ఉన్నత స్థాయికి చేరుకోని మన జిల్లాకు, రాష్ట్రానికి %ు% దేశానికి మంచి పేరు తేవటం లో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు, ఇట్టి కార్యక్రమంలో బెంజమేన్ గారు మిత్రులు హజు, నాగరాజు, హరి,మరియు క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ వాహనాలకు కొత్త టైర్లు,బ్యాటరీలు పంపిణీ

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 28 (నిజం చెపుతాం)పోలీసు అధికారులు,సిబ్బంది తమ విధులలో భాగంగా ఉపయోగించే పోలీస్ వాహనాల యొక్క టైర్లు మరియు బ్యాటరీలు, క్రమం తప్పకుండా నిర్ణీత సమయంలో మార్చుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.మంగళవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి పోలీసు ఎం.టి. విభాగం.రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఏ, శ్రీనివాస్ (పి టి ఓ) పోలీస్ ట్రాన్స్పోర్ట్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ విభాగం నుండి వచ్చిన స్పేర్ పార్ట్లు, టైర్లు, మరియు బ్యాటరీలు,పోలీసు వాహనాలకు (ఫోర్ వీలర్ మరియు టు వీలర్) వాహనాలకు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అందజేశారు.కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.పోలీస్ శాఖ గౌరవం మీ చేతుల్లో ఉందనే విషయం గుర్తుంచుకుని, క్రమశిక్షణతో విధి నిర్వహణ చేస్తూ వాహనాల నిర్వహణ సక్రమంగా చేయాలని సూచించారు.అతి వేగంతో వెళ్లకూడదని, ప్రతి ఒక్కరూ వాహనాన్ని తమ స్వంత వాహనం లాగా చూసుకుంటూ శుభ్రంగా పోలీసుశాఖ క్రమశిక్షణ ప్రతిబింబించేలా చూడాలన్నారు. ఘటనా స్థలానికి వెళ్లే సమయంలో, ఎస్కార్ట్, నేర పరిశోధన ప్రాంతాలకు, వెళ్లే సమయంలోనూ వాహన సామర్థ్యానికి అనుగుణంగా వాహనాలను నడపాలని, నిర్దేశించిన వేగం మించకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.వాహనాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, వాహనంలోపల, బయట శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, వేగ పరిమితి, ఇతర నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. హైవేల మీద ప్రయాణం చేసే సమయంలో వేగనియమాలు విధిగా పాటించాలని, వాహనాల ఇంజన్ ఆయిల్, బ్రేక్, క్లచ్ అయిల్స్, కూలెంట్ అయిల్స్ ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, సమయానికి అనుగుణంగా ఆయిల్ మార్పు చేసుకుంటూ టైర్లలో గాలి సక్రమంగా ఉండేలా చూడాలని, స్పీడ్ బ్రేకర్ల వద్ద వాహనాల వేగాన్ని తగ్గించి వాహనాల జీవితకాలాన్ని పెంచేలా చూసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ల వారీగా వాహనాలను ఎం.టి. రిజర్వ్ ఇన్స్పెక్టర్. పరిశీలించి నివేదిక సమర్పించాలని ఎస్పీ ఆదేశించారు.వాహనాల నిర్వహణ సక్రమంగా ఉండే వారిని గుర్తించి వారికి రివార్డులు ఇచ్చి ప్రోత్సహించడంతో పాటు, నిర్వహణ సరిగా లేని వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.వాహనాల పార్కింగ్ సమయంలోనూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి,వెంకటేశ్వరరావు,డిసిఆర్బి డిఎస్పి, ఉమా మహేశ్వరరావు , వనపర్తి సిఐ, క్రిష్ణ, కొత్తకోట సీఐ. రాంబాబు,ఆత్మకూర్ సిఐ, శివకుమార్,స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు ఎం.టి. విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డబ్బులు వేల గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం...

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ వీరస్వామి మాదిగ.**

వెల్దండ జనవరి 28:( నిజం చెపుతాం)వెల్దండ మండల కేంద్రంలోని ఏ వి ఆర్ గార్డెన్ లో వెల్దండ మండల ఎమ్మార్పీఎస్ మాదిగ సంఘాల ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది. పోలే అశోక్, దూల్ల సామేల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మబ్బు సాయన్న మాదిగ వీరస్వామి మాదిగ మాట్లాడుతూ లక్ష డబ్బులు వేల గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి మాదిగ బిడ్డ ఫిబ్రవరి 7న హైదరాబాద్ కు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. మాలలు సుప్రీంకోర్టు తీర్పును అపహాస్యం చేస్తూ భారత రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలంగా



మాదిగలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మాలల కంటే వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలపై కుట్ర చేసి ఏబిసిడి వర్గీకరణ అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కాటిక రామస్వామి, దుబ్బ నాగేష్ పోలే రాజు, గుద్దటి ప్రభాకర్, కురుమిద్ద యాదగిరి, గుద్దటి రామస్వామి, తక్కేల పల్లి శేఖర్, అంజయ్య, కొయ్యల పుల్లయ్య, కొమ్ము అంజయ్య, గడుసు శివ, రామరాజు, శ్రీను, భాస్కర్, అజిలాపూర్ వెంకటయ్య, శేఖర్, శ్రీను, బాలజంగయ్య, దుల్ల పెద్దయ్య, శ్రీను చొక్కన్నపల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ కమిటీ చైర్మన్ గా కర్నాటి కోటి నియామకం



బోనకల్, జనవరి 28. నిజం చెపుతాం: మధిర నియోజకవర్గానికి సంబంధించి ఆత్మ (అగ్రికల్చర్ టెక్నాలజీ మానేజ్మెంట్ ఏజెన్సీ) కమిటీ చైర్మన్ గా బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన కర్నాటి రామకోటేశ్వరరావు అలియాస్ (కోటి)ని నియమించారు. ఆయన ప్రస్తుతం కలకోట సొసైటీ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ముఖ్య అనుచరుడిగా ఉన్న కర్నాటి కోటికి ఈ పదవి దక్కింది. మండలంలో పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# సర్పంచ్ ఎలక్షన్ల కోసమే పథకాల సర్వేలు ప్రజల నోట్లో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన వద్దు రా నాయన

## - రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలి

- బి ఆర్ ఎస్ మండల కార్యవర్గ సభ్యులు గుగులోతు రాంబాబు నాయక్



తిరుమలాయపాలెం జనవరి 28 నిజం చెబుతాం న్యూస్,,ఇంకెన్నాళ్లు రైతులను మోసం చేస్తారు రేవంత్ పూటకు ఒక మాట మారుస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తూ ఇంకెన్నాళ్లు మీ డ్రామా సాగిస్తారు రేవంత్ రెడ్డి దావోస్ నుంచి వచ్చారు టింగు టింగు మన్నారు ఏమైంది రేవంత్ రెడ్డి ఇకనైనా కనీసం సిగ్గుతో ఉండాలి రేవంత్ రెడ్డి ఇదేనా మీ రైతాంగం మీద చూపిస్తున్న ప్రేమ ఇదేనా ఇందిరమ్మ రాజ్యం సదుశాలుడు బలపాలు దోసాడు అన్నట్టుంది రేవంత్ రెడ్డి పాలన ప్రతి ఒక నిరుపేద కుటుంబానికి రైతు ఆత్మీయ భరోసా ఇవ్వాలి అట్లాగే ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డులు తక్షణమే మంజూరు చేయాలి ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయాలి లేనిపక్షంలో రేపు జరిగే సార్వత్రిక స్థానిక సంస్థలో ప్రజలు నీకు తగ్గిన గుణపాఠం చెప్తారు మీ చేతకాకపోతే రాజీనామా చేయండి కానీ ఇట్లా అపరిచితుడు లాగా వేసాలు వేసి ప్రజలను మోసం చేయడం సరికాదు రేవంత్ రెడ్డి రాత్రి 12 తర్వాత మీ ఫోన్ లు టింగుటింగుమన్నారు ఇప్పుడేమో మార్చి 31 లోపు చేస్తాం అంటున్నాడు ఇంకెన్నాళ్లు ప్రజలను మోసం చేస్తావు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల కార్యవర్గ సభ్యులు గుగులోతు రాంబాబు నాయక్ ప్రభుత్వాన్ని నిలదీయడం జరిగింది

# ప్రతి అంగన్వాడి సెంటర్ నందు కరువేపాకు మునగ మొక్కలు నాటాలి

## - వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ వారు ఇప్పటికే ప్రతి గ్రామ పంచాయతీ లో అర ఎకరం విస్తీర్ణం లో రైతులతో మునగ మొక్కలు నాటించే కార్యక్రమం గురించి మనకు తెలిసిందే .... ఐతే ఇప్పుడు పొలం లోనే కాకుండా అవి ప్రభుత్వ కార్యాలయాలలో కూడా ఉండేలాగా ముందడుగు వేస్తున్నారు ప్రతి అంగన్వాడి సెంటర్ నందు మునగ కరేపాకు మొక్కలను నాటాలని మణుగూరు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి లక్ష్మణరావు మంగళవారం రైతు వేదిక నందు జరిగిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మునగాకుతో చాలా ఉపయోగాలు ఉన్నాయని మునగాకు మనం తినే ఆహారం పప్పులో వేసుకోవచ్చని, మునగకాయలు సాంబార్ కి ఉపయోగపడతాయని, కరివేపాకు తాలింపు కు ఉపయోగపడుతుందని వీటిని వాడటం ద్వారా శరీరం దృఢంగా తయారవుతుందని అన్నారు. ఈ మొక్కలు గ్రామపంచాయతీ నర్సరీ నందు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ విజయలక్ష్మి వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి హారిక, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు ,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# నేలమర్రి ప్రసాద్ మృతి బాధాకరం

## - పడిశాల రఘు-



కోదాడ, జనవరి 28 (నిజం చె ప్ప తా ం ) కో దా డ నియోజకవర్గం %వీజీఖీ% కమిటీ సహాయ కార్యదర్శి శ్రీకాంత్ గారి తండ్రి ప్రసాద్ గారు ఉదయం హార్ట్ స్ట్రోక్ తో మరణించడం జరిగింది. ఈ రోజు నడిగూడెం మండలం రామపురం గ్రామంలో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో.. సీనియర్ జర్నలిస్ట్ వెంకటరత్నం గారు,పడిశాల రఘు, నియోజకవర్గ అధ్యక్షులుగా చెరుకుపల్లి శ్రీకాంత్, బుచ్చిరాములు, తోళ్లగురునాదం, వేజెండ్లశివ, హుజూర్నగర్ నియోజకవర్గం నాయకులు కాంపాటి సందీప్, రుద్రపంగు శ్యామ్, మంద వెంకటేశ్వర్లు, కోశాధికారి మందుల రాంబాబు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కార్యాలయం ను సందర్శించిన ఎం ఎల్ సి ప్రొఫెసర్ కోదండరాం, తిప్పన సిద్ధులు

భద్రాచలం జనవరి 28 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం:పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యాలయమును ఎంఎల్సి ప్రొఫెసర్ కోదండరాం మరియు మొదటి తరం తెలంగాణ పోరాట యోధులు తిప్పన సిద్ధులు సందర్శించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు ఈ ఇరువురి ని సాదరంగా ఆహ్వానం పలికి ప్రొఫెసర్ కోదండరాం కోదండరామ్ కి పుష్పగుచ్ఛమి చ్చి పూలదండలతో శాలువాతో సత్కరించి కార్యాలయమునకు స్థలము ఇప్పించవలసినదిగా కోరి నిర్మాణమునకు కూడా ప్రభుత్వాన్ని మా సమస్యని తీసుకొని వెళ్లి భవన నిర్మాణము అయ్యేటట్లుగా చూడవలసినదిగా కోరుతూ ఒక మెమోరాండమును సమర్పించనైనది. అలాగే విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ని కూడా ఉచిత రీతిన పుష్పగుచ్ఛమిచ్చి పూలదండతో మరియు శాలువాతో సత్కరించారు. అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరాం మరియు సిద్ధులు మా కార్యాలయాన్ని సందర్శించటం చాలా ఆనందదాయకమన్నారు దాదాపు 850 మంది సభ్యత్వం కలిగిన అతి పెద్ద సంఘంగా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఉందని ఈ కార్యాలయంలో కూర్చోనుటకు మరియు సమావేశాలకు ఈ అద్దె భవనము సరిపోవటం లేదని దయతో మీరు మా విశ్రాంత ఉద్యోగులకు కూర్చొని మా సమస్యల పరిష్కారానికి మరియు మా సంఘం స్వచ్ఛంద సేవలను చేస్తుందని మా కార్యాలయంలో ప్రతినెల ఉచిత నేత్ర వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని. అలాగే శ్రీరామనవమి ముక్కోటి తదితర భద్రాచలంలో జరిగే అనేక సేవా కార్యక్రమాలను చేపడుతుందని కావున మాకు ఒక కార్యాలయము నకు స్థలము కేటాయించి ప్రభుత్వం వారు చేపట్టాలని కోరుతూ ఈ ఇరువురి నాయకులకు మెమోరాండం సమర్పించనైనది. కోదండరామ్ మాట్లాడుతూ ఈ కార్యాలయమును పరిశీలించానని కనీసం40 మంది కూడా కూర్చునుటకు ఇబ్బందిగా ఉన్నదని గ్రహించామని మీ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి మీ సీనియర్ సిటిజన్స్ మరియు విశ్రాంత ఉద్యోగులు కూర్చునుటకు కార్యక్రమాలు చేయుటకు స్థలము చాలుదని గ్రహించామని దీనిని వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చి తప్పనిసరిగా స్త లకేటాయింపు చేయిస్తామని హామీ ఇచ్చారు. సిద్ధులు మాట్లాడుతూ నేను కూడా మీ సంఘ సభ్యుడనేని నేను ఎప్పటికప్పుడు కోదండ రాము కి కలిసి విషయాలు తెలియజేసి కార్యాలయం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని సిద్ధులు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ సమితి పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి పూనం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి సంఘం సలహా మాదిరెడ్డి రామ్మోహనరావు. ఉపాధ్యక్షుడు సుబ్బయ్య చౌదరి ఎస్ రాజబాబు మురలీకృష్ణ. ఐలయ్య విష్ణు





మొలకల సుబ్రహ్మణ్యం. విష్ణు మొలకల బదరీనాథ్. రమణ రావు రవన్న నాగరాజు బైరు నరసింహారావు తోట నాగేశ్వరరావు అక్కయ్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక అర్హత బిఆర్ఎస్ కు లేదు

## - చంపినోడే సంతాప సభ పెట్టినట్లు గా ఉంది. రావినూతల గ్రామంలో కమల్ రాజు ప్రెస్ మీట్

## చేబ్రోలు వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు కాంగ్రెస్

బోనకల్, జనవరి 26. చెపుతాం: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ఎన్నో సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది జనవరి 26న రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు జారీ ప్రక్రియ చేపట్టింది. ప్రతి సంక్షేమ పథకం నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుంది. ఓవైపు బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అప్పులు తిరిగి చెల్లిస్తూ సంక్షేమ పథకాలకు నిధులు సమకూరుస్తూ ఆర్థిక శాఖ మంత్రిగా రాష్ట్ర



ఉపముఖ్యమంత్రిగా అహర్నిశలు పాటుపడుతున్న లిభట్టి విక్రమార్కలిని విమర్శించే అర్హత, స్థాయి కమల్ రాజుకు లేదు. గత పది సంవత్సరాలలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని బిఆర్ఎస్ పార్టీ, అందులోని నాయకుల మనుగడ ప్రశ్నార్ధకం కావడంతో దిక్కుతోచని స్థితిలో ఇలా మాట్లాడుతున్నారు. ఓవైపు మధిర నియోజకవర్గం తో పాటు రాష్ట్రమంతా అభివృద్ధి,సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతుంటే ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలకు తెర లేపారు. విజ్ఞులైన మధిర నియోజకవర్గ ప్రజలు భట్టి విక్రమార్క పై నమ్మకం తో గత నాలుగు పర్యాయాలు ఆశీర్వదించారు. కమల్ రాజు మాటలు,వారి నాయకుడు కేసిఆర్ మాటలు ప్రజలు విశ్వసించడం లేదు. రావినూతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పైన, భట్టి విక్రమార్క పైన పసలేని ఆరోపణలు చేస్తున్న కమల్ రాజుకు దుమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి. రాష్ట్ర నియోజకవర్గ అభివృద్ధికై పాటుపడుతున్న లిభట్టి విక్రమార్కపై మీ విమర్శలతో విసిగిపోయిన ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెబుతారనీ ఆయన మండిపడ్డారు.

# గిరి బిడ్డలు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## - టీజేఎస్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం

భద్రాచలం జనవరి 28 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం,గిరి బిడ్డలు చక్కగా చదువుకొని, జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం ఆకాంక్షించారు. మంగళవారం భద్రాచలం విచ్చేసిన ఆయనగిరిజన బీఈడీ కళాశాలను సందర్శించారు. సందర్భంగా విద్యార్థులతో ఆయన మమేకమై మాట్లాడుతూ దేశంలోనే ఏకైక గిరిజన బీఈడీ కళాశాల భద్రాచలం లో ఉండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చదువు యొక్క ప్రాముఖ్యతను ఆయన విద్యార్థిని విద్యార్థులకు చక్కగా వివరించారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న మన దేశానికి చెందిన సుమారు 7 లక్షల మందిని వెనక్కి పంపించేందుకు అమెరికా ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. తక్కువ జీతంతో పని చేస్తున్న మన వారిని వెనక్కి పంపి అక్కడ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఆ ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకుందన్నారు. చదువుతూనే మన సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, చదువుతూనే సంఘంలో గౌరవం పెరుగుతుంది అన్నారు. మీరు మీ గ్రామాలకు వెళ్లినప్పుడు ఖాళీ సమయంలో చుట్టుపక్కల ఉన్న విద్యార్థులకు చదువు నేర్పాలని కోరారు. అనంతరం విద్యార్థులు కళాశాలలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన వెంటనే వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, ఉపాధ్యాయులు నవీన్, కిషోర్, బోధ నేతర సిబ్బంది, తెలంగాణ జన సమితి నాయకులు తిప్పన సిద్ధులు, రేపాక రామారావు గుప్తా, పూణేం



ప్రదీప్ కుమార్, బి దేవదానం ఎం నాగిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, నబి సాహెబ్ , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులు ఉన్నట్టా లేనట్టా....

## - పాలేరు వాగులో నీళ్లు రాక రైతుల కష్టాలు
## - భూగర్భ జలాలు తగ్గుతున్న పట్టించుకోని అధికారులు
## - రోజుకో 30 ట్రిప్పులు చొప్పున వాగులో తవ్వకాలు,
## - ఆఫీసర్లు వచ్చారు పోయారు ,
## - మీకు నేనున్నా చెలరేగుతున్న కాంగ్రెస్ కార్యకర్త,

తిరుమలాయపాలెం జనవరి 28 నిజం చెపుతాం న్యూస్,, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి ముజాహిద్ పురం సరిహద్దుల్లో పాలేరు వాగు ప్రవచిస్తుంది, ఆ వాగు నుండి ఒకరోజు చొప్పున 30 40 ట్రాక్టర్లు బయటకు ఇసుకను తరలిస్తుండగా చూసి చూడనట్టుగా అధికారులు, అసలేం జరిగింది, ఒకడేమో మంత్రి పేరు మరొకడెమో జిల్లా



నాయకుడి పేరు ఇంకొకడేమో మండల నాయకుడు పేరు, ఈ చొప్పున వాళ్ళ మాఫియా జోరుగా కొనసాగుతుంది, అడ్డ వచ్చే నాధుడు లేడు, పట్టించుకునే అధికారులు కాపలా దారిగా ఉంటూ నడుస్తున్నాయని, గ్రామాల్లో గుసగుసలు రవాణా రహదారిలో పాలు గ్రామాలలో వాళ్ళ వ్యాపారానికి ఆరువేల నుండి ఐదువేల వరకు కొనసాగుతుంది వాళ్ళ దందా, ఈ అన్నిటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఓ పక్క రైతులను ఎండబెడుతుంది



వాగులోకి నీళ్లు వదలకుండా, ఈ ప్రభుత్వంలో ఇసుక రావన్న జోరుగా నడుస్తుంటే పాలేరు వాగు చుట్టుపక్కల రైతులు భూగర్భ జలాలు తగ్గుతున్నాయి, ఇసుకను తొవ్వుకొని విచ్చలవిడిగా రహదారిపై వెళుతుంటే ఈ అధికారులు వాటిని పట్టుకునే వాళ్ళు ఎవరూ లేక పాయ, ఓ పక్క నీళ్ళు లేక రైతులు గోసాలాడుతుంటే, వీరి దందా నాయకుల సహాయంతో అధికారుల సలహాతో కొనసాగుతుంది,

# జాతీయ రోడ్డు భద్రత మాసోచవాలు-2025

## - ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం ప్రమాదాలను నివారిద్దాం
## - రావినూతల షైన్ హై స్కూల్

బోనకల్, జనవరి 28.నిజం చెపుతాం:జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు 2025 లో భాగంగా, బోనకల్ మండల పరిధిలో ఉన్నటువంటిషైన్ హై స్కూల్ రావినూతల నందు రోడ్డు భద్రత అవగాహనా సాధస్సు నిర్వహించారు,ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధి గా హాజరు అయినటువంటి వైర వాహన తనిఖీ అధికారి ( బ్రేక్ ఇన్స్పెక్టర్) వరప్రసాద్, కానిస్టేబుల్ అశోక్, పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని రోడ్డు మీద వెళ్ళేటప్పుడు భద్రత ప్రమాణాలని పాటించాలని, పిల్లల్ని వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాలని సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో షైన్ హై స్కూల్ కరెస్పాండంట్ షేక్ అన్వర్ పాషా, షేక్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ నాగేశ్వరా రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రసితా, బస్సు ఇంచార్జ్ కోసూరు రవి షైన్ హై స్కూల్ సిబంది , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# ప్రజా నౌక గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వాక్యాలు దారుణం

**- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు - బోయలపల్లి రేఖ.**



తుంగతుర్తి ప్రతినిధి జనవరి 28 నిజం చెబుతాంకేంద్రమంత్రి బండి సంజయ్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు..గద్దర్ చేసిన ప్రజా పోరాటాలు తెలియక మాట్లాడుతున్నారు.70 సంవత్సరాలుగా ప్రజల కోసం గద్దర్ గొంతు ఆడింది, పాడింది.రజాకార్ల పాలన మీద యుద్ధం చేసింది గద్దర్ , సాహిత్యం ద్వారా ప్రజల్ని చైతన్యపరిచిన ఉద్యమ దీపిక గద్దర్ దొరల పాలనకు దడ పుట్టించిన వీరుడు గద్దర్ అని మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు బోయినపల్లి రేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు 1969 పుట్టిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా అని పాటతో ఉద్యమానికి ఊపిరి పోశారు గద్దర్ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల ప్రాణాలు కోల్పోతుంటే చూసి చలించి ముందుండి ఉద్యమాన్ని నడిపిన యుద్ధ నౌక గద్దర్ పల్లె పట్టణ ప్రజలను చైతన్యం చేస్తూ చివరి వరకు ప్రజల కోసమే తన జీవితాన్ని త్యాగం చేసిన ఒక విప్లవాగ్ని గద్దర్ .గద్దర్ గురించి కనీస అవగాహనా లేని బండి సంజయ్ గ ఇకనైనా గద్దర్ పై చేసిన వ్యాఖ్యలని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# రైతు ధర్నాకు తరలి వెళ్లిన బారస శ్రేణులు...

హుజూర్ నగర్ జనవరి 28 నిజం చెపుతాం న్యూస్ కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నల్లగొండ పట్టణంలో కేటీఆర్ నాయకత్వంలో జరిగే రైతు ధర్నాకు హుజూర్నగర్ నుండి బారస శ్రేణులు తరలి వెళ్ళినారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో బారస నాయకులు మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర గౌడ్ మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ రైతన్నకు అమలు సాధ్యం కానీ అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన రైతు రుణమాఫీ, రైతు భరోసా ఉపాధి హామీ కూలీలకు ఆర్థిక సాయం వంటి పథకాలకు ఎగనామ పెట్టి రైతన్నల గోసపుచ్చుకుంటుందని అన్నారు బారాస పార్టీ కార్యనిర్వక అధ్యక్షులు కేటీఆర్ నల్లగొండ వేదికగా కాంగ్రెస్ పార్టీ రైతన్నలకు చేసిన మోసంపై జంగ్ సైరన్ పూరించి రైతుల పక్షాన పోరాటానికి దిశ నిర్దేశం చేయనున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ కెఎల్ఎన్ రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబి మాజీ జ్,మార్కెట్




వైస్ చైర్మన్ గువ్వల వీరన్న సర్పంచులు అన్నెం శిరీష కొండారెడ్డి గుజ్జుల సుజాత అంజిరెడ్డి కీత జయమ్మ ధనమూర్తి పల్లె నాగిరెడ్డి మాజీ పిఏసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు మాజీ వైస్ ఎంపీపీ రెక్కల శంబిరెడ్డి మండల నాయకులు సారెడ్డి భాస్కర్ రెడ్డి నంది రెడ్డి సైదిరెడ్డి వీరమల్ల సుందరయ్య ఎండి మునీర్ నరసింహారావు చింతకుంట శీను గండు సైదులు మాడుగుల పరుశురాం రాము గురువారెడ్డి బ్రహ్మారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# బాయమ్మ కి నివాళు లర్పించడం జరిగింది



హుజూర్ నగర్ జనవరి 28 నిజం చెపుతాం న్యూస్ తెల్లవారుజామున చనిపోయిన ఆసోదు భాయమ్మ కి నివాళులర్పించడం జరిగిందిహుజూర్ నగర్ 14వ వార్డు తిలక్ నగర్ కు చెందిన అసోదు బాయమ్మ వయసు 80 సంవత్సరాలు చనిపోవడం జరిగింది. అనంతరం దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ ఆమె పార్థివ దేహానికి పూల మల వేసి నివాళులర్పించడం జరిగింది మాల మానాడు కమిటీ సభ్యులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వాళ్ళ కుటుంబానికి అండ దండలు ఉంటాయని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో తిలక్ నగర్ పెద్ద మాలలు, కుడి చెట్టి ఇర్మియ, మామిడి ఇమ్మానుయేల్, కోల్లపూడి ఏసురత్నం, కోల్లపూడి కళ్యాణ్, పెద్దలు కో ల్లపూడి దయాకర్ , కోల్లపూడి యోహాన్, కోల్లపూడి డేవిడ్,మామిడి ఇస్రాయిల్, మామిడి బెంజిమెన్, అబ్రహం, మామిడి సామెల్, దేవదానం,సువార్త, రత్తమ్మ హరీష్, రమేష్, రాజేష్, మహిళలు యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత, సైబర్ నేరాలు మరియు డ్రగ్స్ గంజాయి లపై అవగాహన...

**- యువత సామాజిక భద్రతపై అవగాహన కలిగి ఉండాలి.**
**- దేశ భవిష్యత్తు యువత నడవడికపై ఆధారపడి ఉంది.**
**- ప్రమాదాలు, చెడు అలవాట్లు, గుర్తించాలి.**

కోదాడ అనంతగిరి రూరల్ న్యూస్ జనవరి 28( నిజం చెపుతాంసామాజిక అంశాలు, రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నిర్మూలన పై అనంతగిరి పరిధి అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల నందు జరిగిన అవగాహన కార్యక్రమంలో కోదాడ డీస్పీ శ్రీధర్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, స్థానిక ఎస్సై నవీన్ కుమార్, ఎం వి ఐ.ఎండీ జిలాని,పోలీస్ అధికారులు కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు. పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పోలీసు కళాబృందం సభ్యులు సామాజిక అంశాలు రోడ్డు ప్రమాదాలు మాదకద్రవ్యాల నిర్మూలన యువత ఆదర్శాలు యువత లక్ష్యాలు పలు అంశాలపై ఆటపాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కోదాడ డీస్పీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలు చెడు అలవాట్లకు లోనై వారి బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు, తద్వారా దేశం





యువశక్తిని కోల్పోతుంది. ఇలాంటి పరిణామాలు అభివృద్ధిని సామాజిక భద్రతను దెబ్బతీస్తాయి. కావున ప్రతి ఒక్క విద్యార్థి యువత సామాజిక భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సమాజంలో మంచి చెడుల పట్ల స్పృహ ఉండాలని ప్రమాదాలను గుర్తించాలని కోరారు. ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం వల్ల వారి కుటుంబం వీధిపాలవుతుందని రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని మరీ ముఖ్యంగా యువత అజాగ్రత్తగా వాహనాలు నడపొద్దని కోరారు. మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో యువత ప్రాథమిక భూమిక పోషించాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల కష్టాలను తెలుసుకోవాలని, విద్యార్థిని విద్యార్థులు అందరూ నైతిక విలువలను పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం నందు అనురాగ్ ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ చైర్మన్ జయపాల్ రెడ్డి, ఏవో పాండురంగ ప్రసాద్, మరియు భూపతి రావు, ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎం వి శివప్రసాద్, జాతీయ సేవా సంస్థ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు,పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య , గోపయ్య, కృష్ణ, నాగార్జున, ఈశ్వర చారి, గురులింగం, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ జానీ పాషా, రవీందర్ నాయక్, సాయి కృష్ణ, మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీఆంజనేయ స్వామికి పంచామృత అభిషేక కార్యక్రమం



హుజూర్ నగర్ జనవరి 25 నిజం చెపుతాం న్యూస్ బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామివారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును సయము ఉదయం 9-00 గంటలకు జరిగినది,ఈ కార్యక్రమానికి సహకరించినవారు:- లో గుండా సాయి గణేష్. బెల్లంకొండ స్వప్న. హర్షిత. హస్విక్,ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, ఆనందం వెంకట్, సంపత్ కుమార్, వేదన్స్ కుమార్, రమ. లక్ష్మి. సుశీల. సుప్రియఆలయ సిబ్బంది, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

మధుతి జనవరి 28 నిజం చెపుతాం కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ఇందిరా గాంధీ, గద్దర్ పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వాఖ్యలకు యూత్ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే ఖబర్దార్ అని యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామనే అహంకారంతో నోటికి ఎదివస్తే అది మాట్లాడితే సహించేది లేదన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటి పిలుపుతో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరు, పోటోతో ఇందిరమ్మ సంక్షే పథకాలను పేద ప్రజలకు అందిస్తుంటే బిజెపి నాయకులు ఓర్వలేకపోతున్నారని చెప్పారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ పట్ల ఆయన మాట్లాడిన తీరు సరైంది కాదని ఇలాంటి వాఖ్యలు పునరావృతమైతే బయట తిరగనివ్వమని ఖబర్దార్ అని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరుతో సంక్షేమ పథకాలు పెడితే తప్పేమువందని ప్రశ్నించారు. బండి సంజయ్ చేసిన వాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ ను బయట తిరగనివ్వరన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోరికొప్పుల నరేష్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కొండరాజు, టిపిసిసి సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు రామడుగు నవీన్ చారి, భువనగిరి పార్లమెంట్ యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, గుండ



గాని మహేందర్, మాచర్ల అనిల్, ఎస్కే వలి, కొండగడుపులో నవీన్,ఎస్.కె అక్బర్ బాషా, దుశెట్టి శ్రీకాంత్, ఎస్కే పాషా, వేణు వర్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన చెక్ పోస్ట్ ప్రారంభించిన చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి

నేరేడుచర్ల జనవరి 28 (నిజం చెపుతాం న్యూస్): వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్లనేరేడుచర్ల పరిధిలోగల చిల్లేపల్లి కంటైనర్ చెక్పోస్ట్ ను మార్కెట్ కమిటీ నేరేడుచర్ల పాలకవర్గ చైర్పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమములో పాలకవర్గ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి , పాలకవర్గ సభ్యులు మచ్చ శ్రీను, అని రెడ్డి మధుసూదన్ రెడ్డి, దండ సంజీవరెడ్డి, యలం చెర్వు బాల రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల కార్యదర్శి శ్రీమతి సన్నీ సూపర్వైజర్ ఎండి సమియుద్దిన్ మరియు మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# ఘనంగా గోపాలపురంశ్రీ ఆంజనేయ స్వామికి అర్చనలు అభిషేకాలు

హుజూర్ నగర్ జనవరి 28 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మంగళవారం సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి అర్చకులు అలహరి నర్సింహాచార్యులు ప్రాతఃకాల పూజ, అర్చనల అనంతరం భక్తులకు గోత్రనామాలతో ఆకు పూజలు ,వాహన పూజలు విశేషంగా జరిగాయి తదుపరి స్వామివారికి మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన, స్వామివారికి ఇష్టమైన



అప్పల దండను (వడమాల) అలంకరించి అరటి పండ్లను పులిహోర దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు కార్యక్రమంలో మూడుంబై అన్వేష్ కుమారాచార్యులు ,ఈవో టీవి చలపతి భక్తులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# వాసవి క్లబ్ కోదాడ 2025

కోదాడ, జనవరి 28 (నిజం చెపుతాం) కోదాడ లోని వాసవి భవన్ లో మంగళవారం జరిగిన వాసవి క్లబ్ వార్షిక సమావేశం లో 2025 సం కు గాను అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారుల నియామకం జరిగింది. అధ్యక్షులుగా సేకు శ్రీనివాసరావు, కార్యదర్శి గా పత్తి నరేందర్, కోశాధికారిగా వెంపటి ప్రసాద్ లను నియమిస్తూ రీజియన్ చైర్మన్ బెలిదే భరత్ మరియు జోన్ చైర్మన్ వంగవేటి నాగరాజులు కలిసి వాసవి క్లబ్ అధికారులు, పట్టణ ఆర్యవైశ్య పెద్దల సమక్షం లో నియామక పత్రం అందచేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నియామకముకు సహకరించిన వాసవి క్లబ్ ఆఫీసర్లకు, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులకు తోటి వాసవియన్స్ కు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవేటి రామారావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పబ్బా గీత, చల్లా విజయశేఖర్, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ చల్లా లక్ష్మీనరసయ్య, ఇమ్మడి సతీష్ బాబు, బండారు శ్రీనివాసరావు, దేవరశెట్టి శంకర్, చుండూరు నాగమల్లేశ్వరరావు,



గుడుగుంట్ల సాయి, పైడిమర్రి సతీష్, పైడిమర్రి రామారావు, యాద కిరణ్, అఖిల్ సాయి, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, చల్లా ప్రకాష్ రావు, యాదా సుధాకర్, సేకు రమేష్, ఇమ్మడి రమేష్, మాధవి, మహంకాళి హుస్సేన్ రావు, శ్రీరంగం లక్ష్మణ్, ఉప్పలవంచు శ్రీనివాసరావు, కోటి, వంగవేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి ఎస్సై సురేష్, కానిస్టేబుల్ నాగరాజును పట్టుకున్న ఏసీబీ అధికారులు

**- లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పోలీస్ అధికారులు**

తుంగతుర్తి జనవరి 28 నిజం చెపుతాం సూర్యాపేట జిల్లాతిరుమలగిరి పోలీస్ స్టేషన్ పై మంగళవారం ఏసీబీ అధికారులు రైడ్స్ నిర్వహించగా పిడిఎస్ బియ్యం కేసులో సుమారు లక్ష రూపాయలు తీసుకుంటూ,పట్టుబడ్డ ఎస్సై సురేష్,కానిస్టేబుల్ నాగరాజు ను ఏసీబీ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నారు. సిద్దిపేట జిల్లా వడ్డేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించినట్లు సమాచారం. చంద్రశేఖర్ కు చెందిన పిడిఎస్ బియ్యం కేసులో గత కొంతకాలం నుండి పోలీస్ స్టేషన్ కు వస్తున్న పోలీస్ అధికారులు లక్షల రూపాయలు తీసుకున్నప్పటికీ న్యాయం




జరగకపోగా ఆవేదనకు గురై ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్టుగా తెలిపినట్లు పేర్కొన్నారు. ఏది ఏమైనా ఒకసారిగా సూర్యాపేట జిల్లాలో తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో లక్షల రూపాయల జీతాలు తీసుకుంటూ ప్రజాసేవలో చేయవలసిన వాళ్లే ఏసీబీ అధికారుల చేతుల్లో పోలీస్ అధికారులే పట్టుబడడం ప్రజల్లో, అధికారుల్లో అలజడి నెలకొన్నది. ప్రస్తుతం నియోజకవర్గం లోని పలు తాసిల్దార్ కార్యాలయాల్లో కూడా ప్రతి పనికి ,అంతో కొంతో పనులకు, జోరుగా లంచాలు స్వీకరిస్తున్నట్లుగా ప్రజల్లో గుసగుసలు జరుగుతుండడం గమనార్హం.

# చలి తీవ్రతతో 30 రోజుల్లోనే వరి పైరు పొట్ట దశకు...

**- వరి పంట పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి జావిద్.**



నేరేడుచర్ల జర్మనీ 28 ( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె గ్రామంలో వరి పొలాలని పరిశీలించడం జరిగినది.సీడ్ చిట్టి రకాలను సాగు చేస్తున్న రైతుల పొలాలలో తల్లి కర్రలు, పిల్ల కర్రలు ఈనడం జరుగుతుందని రైతులు సమస్యను తెలియజేశారు. ఎక్కడెక్కడ అయితే సమస్య ఉన్నదో ఆ పొలాలని పరిశీలించడం జరిగినది. ఈ సమస్య అధికంగా 110 నుంచి 120 రోజుల పంట కాలం గల వరి పైరు సాగు చేస్తున్నవారు, నవంబర్ నెలలో విత్తనం వేసుకున్న వారికి చలి కారణంగా ఈ సమస్య అధికంగా ఉన్నది. తక్కువ పంట కాలం గల వరి పైరు చలికి తట్టుకునే స్వభావం ఉండని కారణంగా తల్లి కర్రలు ఈనడ%శీ% వల్ల ఈ సమస్య వస్తున్నది. సరైన పోషకాలను పిచికారి చేయడం వలన ఈ సమస్యని కొంతవరకు అధిగమించవచ్చు. చలి తగ్గి ఎండ మంచిగా ఉన్నట్లయితే పొలాలు తొందరగా రికవరీ అయ్యే అవకాశం ఉన్నది. ఇంకా వేరే ఏమైనా సమస్య ఉందా అనేది తెలవడం కొరకు ఉన్నత అధికారులకు నివేదిక పంపడం జరిగినది.

# వాసవి వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**- పేదింటి ఆడబిడ్డకు వాసవి, వనిత క్లబ్ ఆర్థిక సహాయంలి**

నేరేడుచర్ల జనవరి, 28 (నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందినకందిబండ షబీనా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆమె కూతురు కందిబండ సాన్విత ఉజ్వల భవిష్యత్తు కోసం స్థానిక వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు, సాన్విత భవిష్యత్తు అవసరాల వినియోగం కోసం స్థానిక పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన పథకంలో డిపాజిట్ చేసి పాస్ పుస్తకాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, డిస్టిక్ పి ఆర్ ఓ గరిణె అరుణకుమారి, డిస్ట్రిక్ట్ ఆరోగ్య శిబిరాల ఇంచార్జ్ రాచకొండ శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ అమ్మకు గౌరవం ఇంచార్జ్ కందిబండ శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ గెల్లీ లక్ష్మీనరసింహారావు ,వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అయిత సుమంత్, వనిత క్లబ్ అధ్యక్షురాలు చెరుకు కవిత, మాజీ అధ్యక్షులు గొల్ల సుధాకర్, పాల్వాయి కృష్ణమూర్తి, ఊటుకూరి నటరాజ్, గుండా సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, గజ్జల కోటేశ్వరరావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, జూలూరు అశోక్, గరిణె లక్ష్మీనారాయణ ప్రసాద్, కందిబండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపూర్ లో ఉచిత పశు వైద్య శిభిరం



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ జనవరి 28 (నిజం చెపుతాం ) జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పశు సంవర్ధక శాఖ సహకారముతో న్యాల్కల్ మండలం లోని ఇబ్రహీం పూర్లో సోమవారం నాడు ఉచిత పశు వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా గ్రామంలోని పశు వులకు మండల పశు వైద్యాధికారి డాక్టర్ గణేశ్ పాల్గొని పశువులకు గర్భస్థ పరీక్షలు. సాధారణ చికిత్సలు చేసి తగిన మందులు అందజేశారు. మరియు పాల పోటీలు నిర్వహించి రైతులకు బహుమతులు అందజేశారు. మరియు పాడి రైతులకు పశు పోషణ పాల దిగుబడి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి. గోపాల మిత్రలు చంద్రయ్య. జనార్దన్ రెడ్డి. ఉసెని. ధనరాజ్. నాగప్ప. పాడి రైతులు పాల్గొన్నారు.

# కీసర గుట్ట జాతర తేదీల ప్రకటన




మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ జనవరి 28( నిజం చెబుతాం )ప్రసిద్ధి చెందిన కీసర గుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం జాతర తేదీలను చైర్మన్ తటాకం నారాయణ శర్మ, ఈఓ సుధాకర్ రెడ్డి ప్రకటించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 24న విఘ్నేశ్వర పూజ, 25న స్వామివారి కళ్యాణం, 26న మహా శివరాత్రి రోజున ప్రత్యేక అభిషేకాలు, పూజలు, 27న విమాన రథోత్సవం, 28న వసంతోత్సవం, పుష్పయాగం, మార్చి 1న పూర్ణాహుతి నిర్వహించనున్నట్లు తెలుపుతూ కరపత్రాలు విడుదల చేశారు.

# జిల్లా అదనపు కలెక్టర్ చే సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**- సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం లాంటిది**

**- ఆర్టిఐ కార్యకర్తలు ప్రజలకు,ప్రభుత్వ అధికారులకు మధ్య వారధిగా పని చేయాలి**

**- జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**

కోదాడ రూరల్ న్యూస్ జనవరి 28,( నిజం చెపుతాం )సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సంవత్సర నూతన క్యాలెండర్ ను "సూర్యాపేట జిల్లా ఆదనపు కలెక్టర్" పి . రాంబాబు ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రజలకు ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఈ చట్టం ద్వారా తెలుసుకోవచ్చని, ప్రజలు కావలసిన ఇలాంటి సమాచారాన్ని తెలుసుకోవచ్చని, ప్రజల కు ఇది వజ్రాయుధంలాంటిదని, పార్టీ ఏ కార్యకర్తలు ప్రజలకు ప్రభుత్వ అధికారుల మధ్య వారధి లాగా పని చేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకి తెలిసేలాగా అవగాహన సదస్సులు,చట్టాల పైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. అనంతరం కలెక్టరేట్లోని అన్ని కార్యాలయాలకు సమాచార హక్కు రక్షణ చట్టం 2005 క్యాలెండర్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నెమ్మాది వెంకటేశ్వర్లు, యాద్రాద్రి జోనల్ (నల్లగొండ -యాదాద్రి-సూర్యపేట జిల్లాలు) ఇంచార్జి వంగవీటి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు గోవిందా నవీన్,జిల్లా కో- ఆర్డినేటర్ దేవపంగు విఖిల్,జిల్లా జాయింట్ సెక్రటరీ కడప పెంటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు జే. వెంకన్న, కోదాడ మండలం అధ్యక్షులు బాలెబోయిన రామారావు, మునగాల



మండల అధ్యక్షులు తాళ్ళపాక వినోద్, చిలుకూరు మండల అధ్యక్షులు నూకపంగు వినోద్, నడిగూడెం మండల అధ్యక్షులు మాతంగి సురేష్,జిల్లా సభ్యులు దేవపంగు ప్రసాద్ మొదలగువారు పాల్గొన్నారు.

# ఉరుకొండ పెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ఘనంగా విజయవంతం ఆర్గనైజర్ షబ్బీర్. మాస్. జహంగీర్. ఇబ్రహీం

ఊరుకొండ మండలం జనవరి 28 నిజం చెపుతాం ఊరుకొండ మండల్ ఉరుకొండ పేటలో ఉరుకొండ పేట శ్రీ ఆంజనేయస్వామి జాతర ఉత్సవాల సందర్భంగా రెండు రోజులు యుపిఎల్ ఊరుకొండ పెట్ ప్రైమరీ లీక్ ఘనంగా నిర్వహించారు. ఉరుకొండ పేట యువకులు యుపిఎల్ లో ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను కనబరిచారు నాలుగు టీం లు అద్భుతంగా ఆడి క్రీడాస్ఫూర్తిని చాటారు చివరగా ఫైనల్ మ్యాచ్లో వారాహి వారియర్స్ మరియు ఎం కేజీ లైన్స్ మధ్యన హెూరాహెూరీగా సాగిన మ్యాచ్లో వారాహి వారియర్స్ దే పైచింది సీజన్ 2 యుపిఎల్ ఛాంపియన్స్ గా నిలిచారు ఈ కార్యక్రమంలో. ఉరుకొండ పెట్ మాజీ సర్పంచ్ అనిత నాగోజి. మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్. మాజీ సర్పంచ్ శ్రీనివాసులు. మాజీ ఎంపీటీసీ ప్రభాకర్. ఉర్కొండ పేట అర్చకులు దత్తాత్రేయ శర్మ. శ్రీను శర్మ. అన్నదాత పరశురాం రెడ్డి. మాజీ వార్డ్ సభ్యుడు సిద్ధా .అజహార్. ఊరుకొండ పెట్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు టి రవి గౌడ్. సౌండ్ దాత టీ జంగయ్య గౌడ్. సాటు శ్రీశైలం. మహేష్ శర్మ. బ్లాక్ కాంగ్రెస్ కల్వకుర్తి ప్రెసిడెంట్ పి గోపాల్. మ్యాన్ అఫ్ ది మ్యాచ్ ఎండి కైసర్. పాండు. చెరుకు శివకుమార్. జింగిడి జంగయ్య దాతలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది



# చిలకనగర్ లో రెండు కోట్ల వ్యయంతో మహాప్రస్థానం శంకుస్థాపన,మేయర్ గద్వాల విజయలక్ష్మి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 28( నిజం చెబుతాం )ఉప్పల్ నియోజకవర్గంలోనే ఆదర్శంగా చిల్కానగర్ మహాప్రస్థానం ఏర్పాటు చేస్తాం,మేయర్ గద్వాల విజయలక్ష్మి ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్లో మేయర్ గద్వాల విజయలక్ష్మి సుడిగాలి పర్యటన చిల్కానగర్ డివిజన్ లో సుమారు 2 కోట్ల నిధులతో ఆదర్శనగర్ కాలనీ లోని గ్రేవ్ యార్డ్ లో మహాప్రస్థానం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ లాంఛనంగా శంకుస్థాపన చేశారు. అనంతరం చిల్కానగర్ డివిజన్ లో పలు పెండింగ్ సమస్యలపై కార్పొరేటర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది,బ్యాంక్ కాలనీలోని కోటి నలభై ( 1 కోటి.40 లక్షలు ) వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది.చిల్కానగర్ చౌరస్తా వివేకానంద స్టాచ్యూ నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు నాలుగు ఫీట్ల స్ట్రామ్ వాటర్ ట్రంక్ లైన్ ఏర్పాటు చేయాలని కుమ్మరి కుంట వాసులతో కలిసి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మేయర్ విజయలక్ష్మి ని విజ్ఞప్తి చేయడం జరిగింది. మల్లికార్జున్ నగర్ కాలనీలో హెచ్ఎంటి నగర్ చెరువు నుండి వచ్చే ఓవర్ ఫ్లో స్ట్రామ్ వాటర్ కొరకు ప్రత్యేకమైన ఏర్పాటు చేయాలని మల్లికార్జున్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేయడం జరిగింది.నార్త్ కళ్యాణ్ పూరి పార్కులో 30 లక్షలతో పార్కు అభివృద్ధి చేసినందుకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ నార్త్ కళ్యాణ్పురి వెల్ఫేర్ అసోసియేషన్



సభ్యులతో కలిసి సాలువాతో సత్కరించి పార్కు లోపల ఉన్న ట్రాన్స్ఫార్మర్ ని బయటకు తరలించాల్సిందిగా మేయర్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది. విశతత్ ఎంక్లేవ్ కాలనీ దగ్గర ఉన్న 6 ఫీట్ల కల్వర్టుని శంకుస్థాపన చేసి సుమారు సంవత్సరం గడిచిందని వెంటనే పెండింగ్లో ఉన్న కల్వర్టు వెడల్పు పనిని పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మేయర్ విజయలక్ష్మి ని కోరడం జరిగింది,కళ్యాణ్ ఇందిరా నగర్ కాలనీలో పోచమ్మ టెంపుల్ వద్ద ఉన్న బ్లైండ్ కరువుని వెంటనే రోడ్డు వెడల్పు చేసి ప్రజల సౌకర్యార్థం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కళ్యాణ్పురి ఇందిరానగర్ లోని కమ్యూనిటీ హాల్ ని మల్టీ యుటిలిటీ ఫంక్షన్ హాల్ కి నిధులు కేటాయించి కట్టించాల్సిందిగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఇంద్రానగర్ కాలనీ సభ్యులతో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని కోరడం జరిగింది. పైన వివరించిన అన్ని సమస్యలకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వెనువెంటనే సంబంధిత అధికారులకు నూతన పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని చెబుతూ పెండింగ్లో ఉన్న పనులను వెంటనే కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేసి పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ , ఎస్సీ నిత్యానందం, బీసీ ఆంజనేయులు, ఏ ఎమ్ హెచ్ ఓ రంజిత్, హార్టికల్చర్ డిడి అన్నపూర్ణ, పోలీసు ఏసిపి చక్రపాణి, సి ఐ ఎలక్షన్ రెడ్డి, ఎస్సై చిరంజీవి , పి ఓ రాధా రాణి , ఈఈ నాగేందర్, హరిలాల్, ఈ ఈ నాయక్, డి ఈ రవీందర్,డి ఈ వెన్నెల గౌడ్,ఏఈ వినీత్, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వారి కాలనీ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎట్టకేలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవన నిర్మాణానికి భూమి కేటాయింపు ఉత్తర్వులు జారీ

### - కళాశాల భూమి కేటాయింపు కై ప్రత్యేక చొరవ చూపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ నిజం చెపుతాం జనవరి 28 చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల భూమి కేటాయింపు ఉత్తర్వులను కలెక్టర్ జారీ చేశారు. ఫరూఖ్ నగర్ మండలంలోని లింగారెడ్డి గూడ గ్రామంలోని అలీ సాబ్ గూడ శివారు లోని సర్వే నంబర్ 21 లో పాలిటెక్నిక్ కళాశాలకు 3-00 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ – 109 ద్వారా కేటాయించింది. అట్టి జిఓ ఆధారంగా తేదీ 27.01.2025 నాడు ప్రొసీడింగ్ నెం. %ాజ×%/255/2024 ద్వారా జిల్లా కలెక్టర్ భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తూ ఉన్నత విద్య శాఖ (హైయర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ )కి భూమిని కేటాయింపు పూర్తి చేయాలని స్థానిక ఫరూఖ్ నగర్ తహసీల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు. పై భూమి కేటాయింపు విషయం లో సేరి కల్చర్ డిపార్ట్మెంట్ నుంచి భూమి బదలాయింపు ఉత్తర్వులు పొందే విషయంలో స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ కీలకంగా వ్యవహరించారు. శాఖల అధిపతులతో మాట్లాడి భూమి కేటాయింపుకై మార్గం సుగమం చేశారు. కావున స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పరమేశ్వర్, శాఖధిపతులు విజయ్ కుమార్, లక్ష్మయ్య ప్రసాద్, ఏవో శీతల్ తదితర సిబ్బంది, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి తదితరులు షాద్ నగర్ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు

## ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన ఇర్విన్ అఖిలపక్ష నాయకులు

మాడ్గుల జనవరి 28 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామ అఖిలపక్ష నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిశారు.ఈ మేరకు అందజేసిన వినతి పత్రంలో ఇర్విన్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని,రిజర్వాయర్ నిర్మాణాన్ని రద్దు చేయాలని ఎమ్మెల్యేకు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నట్టు వారు వివరించారు.అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మండల ఏర్పాటుకు తమ వంతు కృషి చేస్తానని రిజర్వాయర్ నిర్మాణ రద్దు విషయాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి సాధ్యమైనంత వరకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్టు అఖిలపక్ష నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు,విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్టు వారు చెప్పారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డికి అభినందనలు



మాడ్గుల జనవరి 28 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం అందుగుల గ్రామంలో బీటీ రోడ్డు గుంతలమయం కావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఉండడంతో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గ్రామం పై అభివృద్ధి దృష్టి సారించి బోరగుండు నుండి వయా అందుగుల,కుబ్య తాండ,పల్లె తండ వరకు మూడు కోట్ల 80 లక్షలు రూపాయల ప్రొసీడింగ్ ను ఆమనగల్ కళ్యాణి గార్డెన్లో కార్యకర్తల సమావేశంలో అందించడం పట్ల అందుగుల గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మి రాజు,మాజీ వార్డు సభ్యులు రడంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గులలో బస్టాండ్ నిర్మాణానికి స్థల పరిశీలన



మాడ్గుల జనవరి 28 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో గతంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి కేటాయించిన 2 ఎకరాల స్థలాన్ని అభ్యుదయ ఫౌండేషన్ వైస్ చైర్మన్ మనోహర్ రెడ్డి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఆర్టిసి రీజినల్ డిప్యూటీ మేనేజర్ లక్ష్మీ ధర్మతో కలిసి మంగళవారం స్థల పరిశీలన చేశారు.అనంతరం వారు మాట్లాడుతు త్వరలో బస్టాండ్ నిర్మాణాన్ని చేపడతామని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి కొత్త పాండు గౌడ్, మాజీ ఎంపీటీసీ దేవయ్య గౌడ్ సత్యం రెడ్డి,ఎమ్మెస్ శ్రీను కల్వకుర్తి డిపో మేనేజర్ సుభాషిని, అసిస్టెంట్ మేనేజర్ శ్వేత, ఇంజనీర్ ప్రసాద్, డిప్యూటీ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్టీసీ యూనియన్ నాయకులు జగదీష్,ఆమనగల్ ఆర్టీసీ కంట్రోలర్ బోయ యాదయ్య నాయకులు మాడ్గుల మండల రేవంత్ మిత్ర మండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ ఆర్ఎంపీ డాక్టర్ అన్నే పాక విజయ్,ఎమ్మె బీరయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన మల్లోజు బిక్షపతి మాతృమూర్తి అమృతమ్మ మృతి చెందిన విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా అభ్యుదయ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి తెలుసుకొని కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చినట్టు రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ చెప్పారు.

## ఇందిరా గాంధీ,గద్దర్ ల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి, యూత్ కాంగ్రెస్ బోడుప్పల్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 28 ( నిజం చెబుతాం)ఇందిరా గాంధీ పై గద్దర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, యువజన కాంగ్రెస్ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఉప్పల్ డిపో వద్ద బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేసింది.ఈ నిరసన కార్యక్రమానికి మెడిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుముల అజయ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పొన్నం తరుణ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అజయ్ బొమ్మక్, అసెంబ్లీ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఎలిమినేటి సురేష్, మేకల సాయికిరణ్ నాయకత్వం వహించారు. అలాగే, అనేక అసెంబ్లీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మున్సిపాలిటీ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, సెక్రటరీలు యువ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాచకొండ రన్నర్స్ "ఆరోగ్య రన్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ, మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 28( నిజం చెబుతాం )మంగళవారం పీర్జాదిగూడ మున్సిపాలిటీ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి రాచకొండ రన్నర్స్ నిర్వహించబోయే మార్చి 2న జరిగే ఆరోగ్య రన్ వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువతరం డ్రగ్స్ కి చెడ్డ అలవాట్లకు బానిసావు తున్నారు . యువతి ,యువకులు రోజు వాకింగ్ ,రన్నింగ్ చేస్తే ఆరోగ్యంగా ఉండి మీరు ఏదైతే కలలుకుంటున్నారో చదువులో గాని ఉన్నత స్థాయి ఉద్యోగాలలో ఉండాలని లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేస్తారు ఈ రన్ లో పాల్గొని ఆరోగ్యంగా ఫిట్నెస్ గా రోజు రన్నింగ్ ,వాకింగ్ చేస్తే ఆరోగ్యంగా ఉంటారని నేటి యువతకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాచకొండ రన్నర్స్ అధ్యక్షులు బండారు ప్రభాకర్ ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్ రాచకొండ రన్నర్స్ సభ్యులు సతీష్ ,డాక్టర్ ప్రశాంత్ ,రఫీ వెంకట్ నాయక్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## సరస్వతీమాతను దూషించిన వారిని చట్టపరంగా శిక్షించాలి

### - హిందూ ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్. రాంబాబు .




నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 28 ( నిజం న్యూస్)గణతంత్ర దినోత్సవం రోజు నారాయణపేట జిల్లా మద్దూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సరస్వతి మాతను దూషించిన వారిని చట్టపరంగా శిక్షించాలని హిందూ ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ రాంబాబు విజ్ఞప్తి చేశారు. చదువుకున్న ప్రతి ఒక్కరు సరస్వతి మాతను చదువుల తల్లిగా భావించి పూజిస్తారని అలాంటి సరస్వతి మాతను కించపరుస్తూ , మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని పరుశ పదజాలంతో దూషించిన వ్యక్తులను చట్టపరంగా శిక్షించాలని హిందూ ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ రాంబాబు అన్నారు.గణతంత్ర దినోత్సవం రోజు మద్దూర్ లో జరిగిన సంఘటనను నిరసిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ బజరంగ్దళ్ ,విశ్వహిందూ పరిషత్,దుర్గా వాహిని మరియు హిందూ ఐక్యవేదిక కార్యకర్తలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వెంకటేశ్వర్లు కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి ప్రవీణ్ కడుదాస్, ఉపాధ్యక్షుడు కన్న శివకుమార్, గౌరవ అధ్యక్షుడు క్యాతన్ రఘు, నగర సంఘ్ చాలక్ మదన్ మోహన్ రెడ్డి ,బజరంగ్దళ్ అధ్యక్షుడు శ్రవణ్కిరటి వెంకటేష్, ఆకాష్, వీరేష్, నితీష్, జంగం శేఖర్ ,ఆంజనేయులు,దుర్గా వాహిని సభ్యులు సుర తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 28( నిజం చెబుతాం ) డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉప్పల్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భగా మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం కన్వీనర్ గంధం నాగేశ్వర్ రావు, చీఫ్ అడ్వైజరీ కందుల లక్ష్మి నారాయణ పటేల్, అధ్యక్షుడు తిపిరి రాజ బాబు నాయకులు గడ్డం శ్రీనివాస్, పంతులు నరహింహా మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కమిషనర్ అవార్డు అందుకున్న పిఎంసి కమిషనర్ త్రిలేశ్వర్ కు ప్రత్యేక సన్మానం, తుంగతుర్తి రవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 28 ( నిజం చెబుతాం)పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వర్ కు ఉత్తమ కమిషనర్ అవార్డు వచ్చిన సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కమిషనర్ తో చర్చలు జరిపి, ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బీసీ సెల్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, మహిళా నాయకులు, అలాగే పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ కళాశాలలో యన్ ఎస్ ఎస్ విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 28 (నిజం చెబుతాం)ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు, విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలను వివరిస్తూ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. విజయకుమార్ అధ్యక్షత వహించగా, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవికుమార్, డా.సిహెచ్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ తదితర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఉప్పల్ ట్రాఫిక్ సిఐ జి మల్లేష్, మరో సిఐ ఆర్.బాబ్యనాయక్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి వాలంటీర్లకు రోడ్డుభద్రతపై అవగాహన కల్పించారు. తివేగం ప్రమాదకరమని, హెల్మెట్ , లైసెన్స్ తప్పనిసరి అని, మద్యపానం చేసి వాహనాలు నడపరాదని పేర్కొన్నారు. సి వాలంటీర్లకు రోడ్డుభద్రతపై అవగాహన కల్పించారు.

## చిల్కానగర్ హిందూ స్మశాన వాటిక శంకుస్థాపన, అధికారులను నిలదీసిన బిజెపి నాయకులు దేవసాని బాలచందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 28 (నిజం చెబుతాం)చిలుకనగర్ స్మశానవాటిక అభివృద్ధి కోసం గత ఐదు సంవత్సరాలుగా చిలుకనగర్ వాసులు అనేక పోరాటాలు చేశామని, గత ఉప్పల్ కమీషనర్ ను వారి ఛాంబర్లో స్మశాన వాటిక అభివృద్ధి కార్యక్రమాన్నీ వెంటనే చేపట్టాలని గెరావ్ కూడా చేయడం జరిగింది.ఈ పోరాటాల తరువాత ఏడాది కిందటే 3 కోట్లతో స్మశాన వాటికను అభివృద్ధి చేస్తున్నామని, డీపీర్ ని తయారు చేశారు.కానీ ఈ రోజు ? 1.98 %జతీ% తో స్మశానవాటిక నిర్మాణ వ్యహం అని శంకుస్థాపన శిలాఫలకంపై ఉండడం, డీపీర్ వేరుగా ఉండడం చూసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్, ఉప్పల్ డిప్యూటీ కమీషనర్ ఆంజనేయలు ని, పూర్వ ఈ ఈ నాగేందర్, ప్రస్తుత ఈ ఈ హరిలాల్ ను అధికారులను నిదీయడం జరిగింది.దానికి ఈ ఈ నాగేందర్ జిఎస్టి అని, సి ఈ ఎస్ ఎస్ అని చెప్పే ప్రయత్నం చేయగా దానిని ఖండిస్తూ 2 కోట్లకు గాను జీఎస్టీ 36 లక్షలు అవుతుందని మిగితా 64 లక్షల ఏమిచేస్తున్నారు, ఎక్కడికి బదలహించారు అని గట్టిగా నిలదీయగా అధికారుల వద్ద సమాధానం లేక నీళ్లు నమిలిన అధికారులు. ఈ విషయం పై జిహెచ్ఎంసి ప్రిన్సిపాల్ కమీషనర్ దాన కిషోర్ కి ఫిర్యాదు చేస్తాం అని అనగా ఈ విషయంపై జోనల్ కమీషనర్ హేమంత్ పటేల్ కలుగ చేసుకొని మిగిలిన నిధులను ఈ హిందు స్మశానవాటిక లోనే ఇతర ఇన్ఫ్రాస్ట్రక్చర్ కి కేటాహిస్తామని, ఈ నిధులని ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు బదలాహించమని హామీ ఇవ్వడం జరిగింది.

## సీఎం ఆదేశాలతో కదిలిన యంత్రాంగం ఉప్పల్ నియోజకవర్గముకు భారీగా నిధులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 28 ( నిజం చెబుతాం)ఉప్పల్ నియోజకవర్గంలో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ,తాగునీటి సమస్యల పనులకు మోక్షం లభించనుంది. నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో ఉన్న సమస్యలను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చర్లపల్లి ,కాప్రా డివిజన్ల కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి స్వర్ణరాజ్,తో కలిసి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి ఎండీ అశోక్ రెడ్డి ఐఏఎస్ తో సమావేశం అయ్యారు. సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో పెండింగ్ పనులు, కొత్త డ్రైనేజీల నిర్మాణం వేగవంతం చేసేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలో కొత్త తాగునీటి పైప్ లైన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల అంచనాలు తయారు చేసి, వెంటనే పనులు ప్రారంభిస్తామని ఎండీ అశోక్ రెడ్డి హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో భారీగా నిధులు కేటాయించి, ఉప్పల్ నియోజకవర్గంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ,తాగునీటి సమస్యలకు ముగింపు పడుతుందని పరమేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సీఎంకు ఉప్పల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాప్రా డివిజన్ గోపాల్ రెడ్డి నగర్ ,రాజీవ్ ఎనక్లేవ్ , బ్యాంకు కాలనీ ,చలసాని హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ,కాప్రా డివిజన్ అధ్యక్షులు నాగ శేషు ,పదమటి మల్ల రెడ్డి ,నాగరాజ్ ,కిషోర్ ,సందీప్ ,పూర్ణ యాదవ్ ,రాకేష్ యాదవ్ ,శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు